నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 24, ఏప్రిల్ 2025 | 16 పేజీలు



16వ పేజీలో..

## భూధార్ కార్డుతో భూ సమస్యల పరిష్కారానికి కృషి

**భూమి హక్కుల భద్రత,భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం ఏర్పాటు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

నూతనకల్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ప్రతి రైతుకు తనకున్న భూమి వివరాలతో పాటు సరిహద్దులు సర్వే హద్దులను ఏర్పాటు చేసి ప్రతి రైతుకు

# వస్తున్నాం.. సర్దుకోండి



**అక్రమార్కులకు ముందే లీకులు**

**తప్పుల తక్కెడ ... తనిఖీలు ఎక్కడ ?**

**సిబ్బంది కొరతను సాకుగా చూపుతున్న వైనం**

**తూచేస్తున్నారా .. దోచేస్తున్నారా..?**

**తూనికల శాఖ పనితీరుపై సర్వత్రా విమర్శలు**

2 లో..

**భువనగిరి, ప్రభాతవార్త :** ఒక వైపు తూకంలో మరో వైపు నాణ్యతలో శఠగోపం పెడుతున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించాల్సిన శాఖ నిర్వహకులే అక్రమార్కులకు లీకులను చేరవేస్తున్నారు. దాడులకు వస్తున్నాం... సర్దుకోండి అంటూ అక్రమ వ్యాపారాలు నిర్వహించే వ్యాపారస్తులతో పాటు తూకాల్లో శఠగోపం పెడుతున్నా నిర్వహకులకు సమాచారం ఇస్తూ మొక్కుబడి తనిఖీలకు వెళ్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తూనికలు, కొలతలు ఈ శాఖ ఒకటి ఉందని చాలా మందికి తెలియదు. తూకాల్లో మోసం ... వస్తువుల్లో కల్తీ, నియంత్రణ శాఖ ప్రధాన విధి.



పట్టణ కేంద్రాల్లోని షాపింగ్‌మాల్స్ నుంచి మొదలుకొని గ్రామీణ ప్రాంతాల్లోని వారపు సంతల వరకు నిత్యం తనిఖీలు చేయాల్సిన తూనికల కొలతల శాఖ నిద్రమత్తులో జోగుతుందే తప్ప అడుగు తీసి కార్యాలయం బయట అడుగు పెట్టడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవల తూకాల్లో శఠగోపం పెడుతూ వినియోగదారులను నిండా ముంచుతున్నారని తూనికల కొలతల శాఖకు ఫిర్యాదులు వెళ్ళినా అటువైపు కన్నెత్తి చూడడం లేదని వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారులను నిలువునా దోచుకుంటున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించాల్సిన తూనికల కొలతల శాఖ తూతూ మంత్రంగా తనిఖీలతో సరి చేస్తూ అక్రమార్కులు దొరికిన చట్టంలో నుంచి ఎలా తప్పుకోవాలో తూనికల శాఖ కొలతల అధికారులు గీతా సారంశం బోధిస్తుండడం యాదాద్రి జిల్లాలో పరిపాటిగా మారింది.



16వ పేజీలో..

## ఎల్ఆర్ఎస్‌తో ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని చేజార్చుకోవద్దు

**జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు**

భువనగిరి ,ఏప్రిల్ 23 ప్రభాతవార్త

అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు, ప్లాట్ల రెగ్యులరైజేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ నిర్ణీత గడువు లోగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాల్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వీరారెడ్డి తో కలిసి కలెక్టర్ .ఎల్ఆర్ఎస్ కు సమర్పించిన ఎల్1, ఎల్2, ఎల్3 దరఖాస్తులపై అవగాహన పరుస్తూ, జిల్లా లోని భూ యజమానులు అందరితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎల్.ఆర్.ఎస్. యొక్క విశిష్టత వివరించారు.ఈ నెల 30వ తేదీ నాటికి ఎల్ ఆర్ ఎస్



2 లో..

## డిగ్రీ కాలేజీల్లో.. కొత్త కోర్సులు

**ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులు**

**నిర్ణయం తీసుకున్న ఎస్సీ గురుకుల సొసైటీ**

**బిఏ, బీకాంలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టినందుకు చర్యలు**

**2025, 26 విద్యా సంవత్సరం నుండి అమలు**

**బీసీ గురుకుల జూనియర్ కాలేజీల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం**

**మే 12 దరఖాస్తులకు తుది గడువు**

**ప్రశ్నార్థకంగా మారిన ప్రైవేటు కాలేజీల మనుగడ**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఇంటర్మీడియట్ పూర్తికాగానే ఎక్కువ శాతం మంది విద్యార్థులు టెక్నికల్ కోర్సులపై ఆసక్తి చూపుతున్నారు. ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఉద్దేశంతో టెక్నికల్ కోర్సుల్లో చేరేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. డిగ్రీ కాలేజీల్లో జనరల్ కోర్సుల్లో చేరేందుకు అంతగా ఆసక్తి చూపటం లేదు. జనరల్ కోర్సుల్లో చేరితే ఉపాధి అవకాశాలు కలగడం లేదని ఉద్యోగాలు కూడా ప్రభుత్వ రంగంలో ఆశించిన స్థాయిలో పొందలేకపోతున్నామని ఆవేదనతో టెక్నికల్ కోర్సులపై ఆసక్తి చూపుతున్నారు. రాష్ట్రంలోని చాలాచోట్ల ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులు పెద్దగా చేరకపోవడంతో మూత వేసుకుంటున్నారు. విద్యార్థుల ఇష్టానికి తగ్గట్లుగా కోర్సులను ప్రవేశ పెట్టలేక ఉన్న కోర్సుల్లో విద్యార్థులు చేరకపోవడంతో ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఒక్కటొక్కటిగా మూత వేస్తూ వస్తున్నారు. వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

## రబీ ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహణకు .. సమన్వయంతో పనిచేయాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ, ప్రభాతవార్త, ఏప్రిల్ 23

రబీ ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ మండలం గట్టు కింది అన్నారం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో డీసీఎంఎస్ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ కేంద్రంలో సుమారు 150 కుప్పలు ధాన్యం రాగా, ధాన్యం తక్షణమే కొనుగోలు వేగవంతం చేసి మిల్లులకు



2వ పేజీలో..



# వస్తున్నాం .. సర్దుకోండి ..

(మొదటి పేజీ తరువాయి..)

యాదాద్రి జిల్లా పరిధిలో సుమారుగా 100కు పైచిలుకు వేబ్రిడ్జి కాటాలతో పాటు 150 పైచిలుకు పెట్రోల్‌బంకులు కొనసాగుతున్నప్పటికి కొంతమంది వ్యాపారస్తులు కొలతల్లో, తూకాల్లో శఠగోపం పెడుతూ వినియోగదారులకు కుచ్చు టోపి పెడుతున్నారని, అందిన కాడికి వినియోగ దారుల జేబులను చిల్లులు పెడుతున్నారు. వేబ్రిడ్జి క్యాంటాల్లో భారీ స్థాయిలో వ్యత్యాసం చూపుతూ ... అన్నదాతలను నిలువునా ముంచుతున్నా ... తూనికల కొలతల శాఖ అధికారులు మొక్కుబడి తనిఖీల వైపే మొగ్గు చూపుతున్నారు. కిలో అంటే 850 నుంచి 950 గ్రాములు, మీటర్ అంటే 800ల నుంచి 900ల మిల్లీమీటర్లు, క్వింటాలు అంటే 95 నుంచి 96 కిలోల చొప్పునే తూకాలు చేస్తున్న సంఘటనలు సైతం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం), మోటకొండూరు, వలిగొండ, భువనగిరి, చౌటుప్పల్, రామన్నపేట, తదితర మండలాల్లో లేకపోలేదు. వీటిపై కొరడా ఝులిపించాల్సిన తూనికల కొలతల శాఖ తమకు సరిపోయే సిబ్బంది లేనందున ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ వనరులను రాబట్టడంలోనే దృష్టి సారిస్తున్నాం తప్ప తనిఖీలు చేయలేం అంటూ చేతులు ఎత్తేయడం పట్ల ఆ శాఖ పనితీరుపై వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**–ఎలక్ట్రానిక్ క్యాంటాల ట్యాంపరింగ్**

సాధారణంగా త్రాసులతో మోసాలు చేస్తారని, ఎలక్ట్రానిక్ క్యాంటాలతో మోసం ఉండదని జనాల్లో అభిప్రాయం ఉంది. దానిని వ్యాపారులు ఎలక్ట్రానిక్ క్యాంటాలను ట్యాంపర్ చేసి దోపిడికి పాల్పడుతున్నారు. అసలు సాధారణ త్రాసు కన్నా వీటిలో మరింత సులువుగా మోసం చేసేందుకు అవకాశం ఉండడమే దీని ప్రధాన కారణం. ఎలక్ట్రానిక్ క్వాంటాలు ఖాళీగా ఉన్నప్పుడు డిస్‌ప్లే ఉన్న సున్న బరువు చూపిస్తుంది. తరువాత సరుకులు, వస్తువులు పెట్టి బరువు లెక్కిస్తారు. అయితే ఎలక్ట్రానిక్ క్యాంటాలపై ఉండే ఆప్షన్ మార్చడం ద్వారా తక్కువ సరుకులు పెట్టిన ఎక్కువ బరువు డిస్ల్పేపై కనిపించేలా చేస్తున్నారు. ఉదాహరణకు క్యాంటాపై 20 కిలోల సరుకు పెడితే 21,200 గ్రాములు ఉన్నట్లు చూపుతుంది. అదే ఆప్షన్ మార్చితే సక్రమంగా 20 కిలోల బరువు చూపుతుంది. ఏది ఏమైనప్పటికి జిల్లాలో తూకాల్లో శఠగోపం పెడుతుండడంతో చివరకు ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేస్తే ప్రతి లారీకు సుమారుగా 2 క్వింటాల బరువు వ్యత్యాసం తక్కువ ఉందని ట్రక్ షీట్లలో కోతలు విధిస్తుండడంతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు దిక్కు తోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న తూనికల కొలతల శాఖ అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదని వినియోగదారులు వాపోతున్నారు.

# డిగ్రీ కాలేజీల్లో కొత్త కోర్సులు

(మొదటి పేజీ తరువాయి..)

యాజమాన్యము డిగ్రీ కళాశాలలను నిర్వహించలేక ఏమి చేయాలో అర్థం కాక చేతులు కట్టుకొని కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో కూడా 202526 విద్యా సంవత్సరం నుండి కొత్త కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేయాలని యోచిస్తున్నారు. ప్రస్తుతము సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీల్లో బిఎస్సి బీకాం బి జెడ్ సి కోర్సులు మాత్రమే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సొసైటీ పరిధిలో 30 గురుకుల డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాల్లో గురుకుల డిగ్రీ కళాశాల లు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత ము అమలు చేస్తున్న కోర్సులకు ఆదరణ తగ్గుతున్న నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు సాగుతున్నారు. కోర్సు పూర్తి చేయగానే ఉద్యోగం వచ్చేలా కోర్సులు ప్రవేశపెట్టాలని కార్యచరణతో ముందుకు సాగుతున్నారు. బీకాం సి ఏ, సి ఎస్, ఫైనాన్స్ తో పాటు టూరిజం బిఏ ఆర్కియాలజీ కోర్సులను ప్రవేశ పెట్టేందుకు నిర్ణయించారు. అంతేకాకుండా ఫుడ్ సైన్స్ ,న్యూట్రీషియన్, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ తెరఫీ, నర్సింగ్ కోర్సులను ప్రవేశపెడితే పూర్తికాగానే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని సొసైటీ అధికారులు నిర్ణయించి కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. బీకాంలో మూడు కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కొత్త కోర్సులకు డిమాండ్ పెరుగుతుండడంతో అందుకు అనుగుణంగా సొసైటీ అధికారులు అమలు చేసేందుకు కృషి చేస్తున్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ప్రభుత్వమే సౌకర్యాలు అన్ని కల్పిస్తుండడంతో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నారు. విద్యార్థులు కూడా అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారు. ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారు. ఫలితంగా గురుకుల పాఠశాలలకు విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి మంచి ఆదరణ లభిస్తుంది. క్రమశిక్షణతో కూడిన విద్యా బోధనతో పాటు సౌకర్యాలను కూడా సక్రమంగా కల్పిస్తుండడంతో విద్యార్థులు చేరేందుకు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలోనే ఎస్సీ గురుకుల డిగ్రీ కళాశాలలను మరింత బలోపేతం చేసేందుకు ఎక్కువ మంది విద్యార్థులు చేరేందుకు కొత్త కోర్సులను ప్రవేశపెట్టినందుకు నిర్ణయించారు. ఈ కోర్సులు విద్యార్థులకు ఎంతగానో తోడ్పడతాయని సొసైటీ అధికారులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా బిసి గురుకుల జూనియర్ కాలేజీల్లో 202526 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరంలో చేరేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి. ఈనెల 22న దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. మే 12 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు తుదిగడువు. పదవ తరగతిలో విద్యార్థులు పొందిన మార్కుల ఆధారంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సీట్ల కేటాయింపు చేస్తారు. బీసీ గురుకుల జూనియర్ కాలేజీల్లో పలు కోర్సులను అమలు చేస్తున్నారు. ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఈసి, ఎం ఇ సి, అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్, కంప్యూటర్ గ్రాఫిక్స్, యానిమేషన్, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్, కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఫిజియోథెరపీ కోర్సులు జూనియర్ కాలేజీల్లో అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో బీసీ సంక్షేమ శాఖ పరిధిలో 130 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. బీసీ గురుకుల సొసైటీ కి సంబంధించిన వెబ్సైట్లో పూర్తి వివరాలు ఉంటాయని సంబంధిత శాఖ అధికారులు పేర్కొన్నారు. బీసీ గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రత్యేకంగా దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదు. వారు పదవ తరగతి పూర్తి చేసిన గురుకుల పాఠశాల, కాలేజీలో ప్రిన్సిపాల్ కు దరఖాస్తులు చేసుకుంటే సరిపోతుంది. అక్కడ చదువుకున్న విద్యార్థులకు మొదట ప్రాధాన్యత ఇస్తారు. బిసి గురుకులాల్లో కూడా ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టి జూనియర్ కాలేజీల స్థాయిలోనే అమలు చేస్తున్నారు. కోర్సులు సత్ఫలితాలను ఇస్తున్నాయి. చేరేందుకు విద్యార్థులు కూడా ఆసక్తి చూపుతున్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ఆధ్వర్యంలో జూనియర్, డిగ్రీ కాలేజీలు నిర్వహిస్తుండడంతో ప్రైవేటు కాలేజీల్లో చేరేందుకు పేద విద్యార్థులు ముందుకు రావడం లేదు. మూతపడే స్థితికి చేరుకుంటున్నాయి. సౌకర్యాలన్నీ ప్రభుత్వమే సంక్షేమ శాఖల డిగ్రీ కళాశాలల విద్యార్థులకు కల్పిస్తుండటంతో ప్రైవేటు కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపటం లేదు. సంక్షేమ శాఖల అధికారులు జూనియర్, డిగ్రీ కాలేజీలను మరింత బలోపేతం చేసేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు.

# రబీ ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

పంపించేందుకు చర్యలు తీసుకున్నారు. ఒకేసారి ధాన్యం కుప్పలన్నీ సరైన తేమశాతం కలిగి రావడం,అయితే తాలుతో రావడం,అదే సమయంలో ఎక్కువ లారీల అవసరాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించేందుకు అక్కడినుండే మిల్లర్లు,లారీ కాంట్రాక్టర్ తో మాట్లాడి లారీలు ఏర్పాటు చేయించారు.తాలు విషయమై రైతులతో ఆమె మాట్లాడుతూ తాలు,తరుగు లేకుండా సరైన తేమ శాతం తో ధాన్యాన్ని తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించడం జరుగుతుందని తెలిపారు .మిల్లర్లు ఎలాంటి ఆటంకాలు లేకుండా వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు. అప్పటికప్పుడే ఆమె సుమారు 30 లారీలను ఏర్పాటు చేయించి 60 కుప్పలు కొనుగోలు కేంద్రం నుండి పంపించే విధంగా చర్యలు తీసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెలుగుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సైతం ఆకస్మికంగా తనిఖీ చేశారు . రికార్డుల నిర్వహణ సక్రమంగా చేయాలని, అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉండాలని, రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు కౌన్సిలింగ్ చేయాలని మిల్లర్లు, రైతులు, కొనుగోలుదారులు అందరు సమన్వయంతో పనిచేసి రబీ ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పారు. నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్ తదితరులు ఉన్నారు



# భూమి సమస్యలకు కొత్త ఆర్ఓఆర్ చట్టంతో సంపూర్ణ పరిష్కారం

**షెడ్యూల్ ను అప్లై చేసి అధికారుల స్థాయిలోనే సమస్యలు పరిష్కారం**

**భూ భద్రత, భూ హక్కుల రక్షణ తో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం**

**మధిరలో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్**

మధిర ఏప్రిల్ 23 ప్రభాతవార్త

అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించే దిశగా కొత్త ఆర్ఓఆర్ భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ లో మధిర మండలానికి సంబంధించి భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూముల పై జరుగుతున్న వివాదాలను తొలగించి, పారదర్శకంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమాచారం, జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి పూర్తి సరిహద్దులు చేసి భూ యాజమాన్యం నిర్ధారించడం జరుగుతుందని వివరించారు.భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించేవారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ అప్లై ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి చట్టం రూపొందించారని తెలిపారు.

# ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ.

**దెందుకూరులో ఆడపిల్ల జ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్..**

మధిర ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ అన్నారు. ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప మా!!ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహనా, సమీర్ దంపతుల ఇంటికి వెళ్లి వారికి స్వీట్ బాక్స్ అందజేసి సర్టిఫికెట్ ఇచ్చి సాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ ఇంటికి అదృష్టంగా భావించాలని అన్నారు.ఆడబిడ్డలను గొప్పస్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువకాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని తెలిపారు.జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ్మ ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి

*పెద్దవూర ఏప్రిల్ 23 ప్రభాతవార్త*



పెద్దవూర మండల కేంద్రం శ్రీ మల్లికార్జున ఫంక్షన్ హాల్ నందు దేవరకొండ నియోజకవర్గం, చందంపేట గ్రామ వాస్తవ్యులుచారకొండ తిరుపతయ్య కుమార్తె,శ్రీ పూజిత భీమయ్య గార్ల వివాహ మహోత్సవానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్మ గూడెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

*పెద్దవూర ఏప్రిల్ 23 ప్రభాత వార్త*



వెల్మ గూడెం ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి తరి రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు కూడా అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నెం వెంకటేశ్వర్లు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భాషిపాక లక్ష్మి సురేందర్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మహమ్మద్ రహీం నామిరెడ్డి ప్రశాంతి ఉప్పునూతల వెంకయ్య మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారు గ్రామస్తులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఉగ్రవాదుల దాడికి ..నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 23*



నిన్న సాయంత్రం జమ్మూ కాశ్మీర్లో హిందూ టూరిస్ట్ ల పై ముష్కరులు దాడి చేసి 27 మందిని మట్టు పెట్టినందుకు నిరసనగా ఈరోజు నందికొండ మున్సిపాలిటీ జేఏసీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది మాజీ కౌన్సిలర్ రమేష్ జీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వర్తక సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్న వారిలో నజీరు కిషోర్ గణేష్ రంగరాజు సంగమేశ్వర క్లాత్ మర్చంట్ శంకర్ మున్నాభాయ్ పగిడిమర్రి యోహాను కాంపల్లి రామస్వామి ఆర్టిస్ట్ స్వతంత్ర సత్యనారాయణ బిల్డర్ ముత్యాలముగ్గు అధ్యక్షులు మంజల జనార్దన్ గాజుల రాము ఆత్మకూరు రమణయ్య వల్లపు నాగార్జున ఆలేటి గురవయ్య వేమవరపు రాములు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## ఆలయ ప్రతిష్ట కి విరాళం అందజేసిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 23:*



మండల పరిధిలోని గరికేనట్ తండా గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ సీతా రామచంద్ర స్వామి లక్ష్మణ హనుమ సమేత స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసి నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఆలయ నిర్మాణం కొరకు రూ 2,50,000/ విరాళం అందజేసారు అయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు క్రిష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్, మేరావత్ ముని నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడుల్లో అమరులైన వారికి నివాళులు...

*చింతపల్లి ఏప్రిల్ 23 ప్రభాత వార్త :*



జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలో ని పెహల్గాంవ్ వద్ద హిందు టూరిస్టులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 27మందిని పొట్టన పెట్టుకున్న ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్, బిజెపి ఆధ్వర్యంలో క్రొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించి జీహాదీల కాల్పుల్లో అమరులైన వారికి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమం లో శివర్ల రమేష్, వెన్నం శేఖర్, కుకడపు రామకృష్ణ, జహంగీర్,, శ్రీను, అభినవ్, మోర వెంకట రమణ,ఉప్పల యాదయ్య, శివ కుమార్, కుందేళ్ల చెన్నయ్య, పాల కూర రాజు, రవి యాదవ్, కడారి రమేష్, చింటూ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు...

## వివాదాస్పద భూమిని పరిశీలించిన ఆర్డీవో

*డిండి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని 14 సర్వే నెంబర్ లోని వివాదాస్పదంగా ఉన్నటువంటి ధన కుంట శిఖం 25 ఎకరాల 19 గుంటల భూమిని సదరు రైతు తమ పేరిట పట్టా చేసుకొని అట్టి భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు అమ్ముకోవడంతో వివాదాస్పదంగా మారిన భూమిని బుధవారం రోజున ఆర్డీవో రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ధన కుంట శిఖం భూమిని పరిశీలన చేసి చుట్టూ పక్కల రైతులను ఆరా తీసి ధనకుంట ఉండేదని వర్షం వచ్చినప్పుడు నీరు నిల్వ ఉండేదని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ చేసేంతవరకు ఎలాంటి పని చేయకూడదని సదరు రైతులకు ఆర్డీవో సూచించారు. ఆర్డిఓ వెంట తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, సర్వేయర్ ముత్తయ్య రైతులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష, జరిమానా

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు.ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఆరుగురు పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. పట్టుబడిన వారిని ఈరోజు కోర్టులో హాజరు పరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష మరియు రూ.2000 జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన అయిదు మందికి కలిపి రూ.6000/ జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మంగళవారం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కుక్కల దాడిలో ఎనిమిది గొర్రెలు మృత్యువాత

*మోతె .. ఏప్రిల్ 23 ప్రభాత వార్త...*



కుక్కల దాడిలో ఎనిమిది గొర్రెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామంలో బుధవారం తెల్లవారు జామున చోటుచేసు కుంది. బాధితులుతెలిసిన వివరాల ప్రకారం కరక్కాయల గూడెం గ్రామానికి చెందిన గుండాల సత్యం గొర్రెల కొట్టంలోకి కుక్కలు ప్రవేశించి గొర్రెలపై విచక్షణారహితంగా దాడి చేయగా ఎనిమిది గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. వీటి విలువ సుమారు 80 వేలు ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రామంలో కుక్కలు విపరీతంగా ఉన్నాయని, ఇళ్లలో నుంచి బయటికి రావాలంటే భయమేస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడదను అరికట్టాలని కోరుతున్నారు.

## మనస్థాపానికి గురై ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

*భువనగిరి రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:*



ఇంటర్ పరీక్షలో ఫెయిల్ అయ్యానని మనస్థాపానికి గురై విద్యార్థి ఆత్మ హత్యకు పాల్పడ్డ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బస్వపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన రాసాల అఖిలేష్ యాదవ్(16) భువనగిరిలో ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువు తున్నాడు. మంగళవారం విడుదలైనఫలితాల్లో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి సోదరుడు అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు

**మల్యాల, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ హక్కుల పై ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై గురువారం మల్యాల మండలం ముత్యంపేటలోని ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మల్యాల తహసిల్దార్ మునీందర్ తెలిపారు, కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరవుతారని, విజయవంతం చేయాలని ఆయన కోరారు,

# రైతు వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

*అనంతగిరి ఏప్రిల్ 23 ప్రభాత వార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధతను రైతు వ్యతిరేక విధానాలతో పాలన చేస్తుందనీ బిజెపి నల్లగొండ పార్లమెంట్ కేంద్ర సంక్షేమ పథకాల పర్యవేక్షణ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు అన్నారు గొండ్రియాల గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా బీజేపీ బృందం వాయిల శింగవరం, త్రిపురవరం, కొత్త గోల్ తండా , అమీనా బాద్ , గొండ్రియాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించటం జరిగిందన్నారు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రబీ వరి దాన్యం అమ్మకానికి తీసుకురాకపోవటానికి అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం , తేమ విషయంలో , తాలు ఉన్నదని తూర్పు బోయాలని అనేక సాకులతోని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇదే ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అదే మిల్లరు దిగుమతి చేసుకొని వెంటనే డబ్బులు చెల్లిస్తున్నారని తెలియజేశారు వివిధ సమస్యలతో ఇబ్బందిపడి దాన్నే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మితే నగదు చెల్లింపు విషయం కానీ బిల్లింగ్ విషయంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు దీనిని దృష్టిలో పెట్టుకొని రైతు బయట మార్కెట్ కన్నా ఐకెపి సెంటర్లు అమ్మితే అదనంగా 500




రూపాయలు సన్న రకాలకు బోనస్ ఇస్తామని చెప్పిన, అమ్మే పరిస్థితి లేదన్నారు. ఈరోజు ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి జరిగేది మరొకటని విమర్శించారు రాష్ట్రవ్యాప్తంగా 48 లక్షల హెక్టార్లలో కోటీ 10 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం పండినదని వ్యవసాయ శాఖ వారు చెబుతున్నారనీ, రైతు అవసరాలకు పోను 70 లక్షల మెట్రిక్ టన్ను ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని బహిరంగంగా ప్రభుత్వం ప్రకటిస్తుందనీ 18 ఏప్రిల్ వరకు రాష్ట్రంలో ఉన్న ఎనిమిది వేల రెండు వందల ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేసినది 8 లక్షల 71 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారనీ వారం రోజుల్లో ఐకెపి సెంటర్లకు ఒక్క గింజ ధాన్యం కూడా రాదు అంటే ఈ రబీ సీజన్ మొత్తంలో ప్రభుత్వం చెప్పిన 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలులో 10 లక్షల వ్యక్తికి టన్నులు కూడా కొనుగోలు చేయలేని పరిస్థితి ఉందన్నారు.

ప్రభుత్వము సన్నరకాలకు 500 రూపాయలు ఎం ఎస్ పి ధరల మీద బోనస్సు ఇస్తానన్న ఒక ఎకరానికి 15 వేల రూపాయలు అదనంగా ఇస్తా అన్నా ఐకేపి సెంటర్ల ద్వారా ధాన్యం రైతులు అమ్మటానికి సుమకంగా లేదంటే ఆ యొక్క ఐకెపి సెంటర్లలో ఏ విధమైన విధానం ఉన్నదో ఏ విధమైన ఇబ్బంది ఉందో అర్థం అవుతుందన్నారు. ఏడాదిన్నర నుంచి పాలిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వము రైతులకు జరిగిన పంట నష్టపరిహారాన్ని సరి అయిన విధంగా ఇవ్వలేకపోయిందన్నారు. గత సంవత్సరం ఆగస్టు సెప్టెంబర్ లో వచ్చిన తుఫాను వల్ల ములుగు ఖమ్మం నల్లగొండ ఉమ్మడి జిల్లాలలో జరిగిన పంట నష్టానికి ఎ న్డీ ఆర్ ఫ్ నిధుల నుండి 231 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి మంజూరు చేయడం జరిగినదనీచ తెలంగాణ రాష్ట్రానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డీ ఆర్ ఎఫ్ నిధుల ద్వారా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో 412 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎడ్లపల్లి వెంకట నరసయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మునగాల శ్రీనివాసరావు బీజేపీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు యడ్లపల్లి రామారావు ఎస్.కె యాకూబ్ శీలం సైదులు శివరావు మొదలగు పాల్గొన్నారు




## పండ్ల వ్యాపారస్తుల ఆర్థికభివృద్ధికి చేయూత

*కోదాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:*



పండ్ల వ్యాపారస్తులు అందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆ సంఘం అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ షేక్ షమ్మీ అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో సంఘ గౌరవ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ తో కలిసి సంఘ సంక్షేమ నిధి నుండి సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందజేసి మాట్లాడారు. పండ్ల వ్యాపారస్తులు అధిక వడ్డీలకు తీసుకొని ఆర్థికంగా నష్టపోకుండా సంఘం అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలను సకాలంలో చెల్లించి మరింత మందికి అవకాశం కల్పించే విధంగా సంఘ సభ్యులు అందరూ సహకరించి సంఘ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, జానీ, జిలాని, సలీమా, శేషు,నరసింహారావు, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు పెంపునకు కృషి చేయాలి



*నడిగూడెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:*

కళాశాలలో విద్యార్థుల నమోదు పెంపుకు అధ్యాపకులు కృషి చేయాలని నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్ అన్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల్లో నడిగూడెం జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడం పట్ల బుధవారం అభినందించారు. కళాశాల స్థాయిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను పట్టు శాలువలతో సన్మానించారు. వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాలలో ఎక్కువ శాతం మంది విద్యార్థులు చేరేలా ఇప్పటినుంచే ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు జాన్ పాషా శ్రీధర్ కృష్ణ మహేష్ వెంకటేశ్వరరావు నాగరాజు ఉపేందర్ ఈశ్వర్ వీరన్న మనీ రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధర ప్రకటించాలి

*నడిగూడెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:*

ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్న పండ్ల తోటలను రైతులను ఆదుకునేందుకు పంటల బీమా పథకాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, తెలంగాణ పండ్ల తోటల రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల పంటలకు మద్దతు ధర నిర్ణయించినట్లుగా , మామిడి, బత్తాయి, నిమ్మ , వగైరా కు కూడా మద్దతు ధర ప్రకటించి, దళారుల నుండి పండ్ల తోటల రైతులను రక్షి ంచాలని, తమ ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు ,శీతల గిడ్డంగులు నిర్మించాలని, పండ్ల తోట రైతులను ప్రోత్సహించేందుకు, నర్సరీ, మార్కెటింగ్,ఫలసాగర్ పథకాన్ని పునరుద్ధరించి, రైతులకు అవసరమైన మొక్కలు, ఎరువులు ఉచితంగా అందజేయాలని, వీరాంజనేయులు కోరారు. అకాల వర్షం, ఈదురు గాలులతో, వడగండ్ల తో నష్టపోయిన పండ్ల రైతు లకు ఎకరాకు 50 వేలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## నడిగూడెంకు కలెక్టర్ రాక

*నడిగూడెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:*

ఈ నెల 25న నడిగూడెంకు కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్ రానున్నట్లు మండల తహశీల్దార్ సరిత తెలిపారు. భూ భారతి చట్టంపై నడిగూడెంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు హాజరుకానున్నారని తెలిపారు. రైతులు, ప్రజాప్రతినిధులు సకాలంలోహాజరు కావాలని కోరారు.

25 న భూభారతి పై అవగాహన మునగాల ఏప్రిల్ 23 ప్రభాతవార్త ఈనెల 23న భూభారతి పై అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు సమావేశం నిర్వహిస్తున్న చెప్పారు. ఈ సదస్సుకు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి జిల్లా కలెక్టర్ తేజస్సు నందులాల్ పవర్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండల ప్రజలు రైతులు మండల అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

## ప్రమాదవశాత్తు లారీ క్యాబిన్ దగ్ధం

*మునగాల ఏప్రిల్ 23 ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు లారీ క్యాబిన్ దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని బరాకత్ గూడెంలో మంగళవా రం అర్ధరాత్రి చోటుచే సుకుంది. వివరాల్లోకెళ్తే సూర్యాపేట నుండి కోదాడ వైపు వెళ్తున్న లారీ ఎలక్ట్రిక్ సమస్యతో ప్రమాదవశాత్తు క్యాబిన్ కాల్తుండడంతో గమనించిన డ్రైవర్ తప్పించుకున్నారు. ప్రమాదంపై కోదాడ ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలు అర్పడం జరిగింది. ఈ ప్రమాదం నుంచి డ్రైవర్ బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నడిగూడెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:*

నడిగూడెంలో గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారి కె. సైదయ్య తెలిపారు.నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో లెవెన్ కె.వి నడిగూడెం ఏజిఎల్ ఫీడర్,లెవెన్ కె.వి లైన్‌కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

*కోదాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:*

మంగళవారం రాత్రి పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఇద్దరు వ్యక్తులు పట్టుబడినట్లు ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ తెలిపారు. పట్టుబడిన వారిని బుధవారం కోర్టులో హాజరు పరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన ఒక్కరికి రూ.2000/ జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.

## పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి

*నడిగూడెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:*

పాఠశాలలకు బుధవారం చివరి పని దినం కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నందున తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. పాఠశాలలు పున ప్రారంభం రోజున తమ పిల్లలను పాఠశాలలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డి గూడెంలో ఘనంగా ధ్వజస్తంభ వేడుకలు

*మునగాల ఏప్రిల్ 23 ప్రభాతవార్త*




మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెంలో జీవ ధ్వజస్తంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రా మ ం ల ో ని ఆ ం జ నే య ం స్వా వి ం దేవాలయం వద్ద భక్తిశ్రద్ధలతో జీవ ధ్వజస్తంభ వేడుకలు వేద మంత్ర పండితో చరణ మధ్య అర్చకులు ప్రతిష్టాపన నిర్వహిం చారు. గ్రామా నికి వచ్చిన ఆడప డుచులు బంధు మిత్రులతో ఒక్కసారిగా కళక ళలాడిపోయింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.జాతర మాదిరిగా సం దడి వాతావరణం లో సాయంత్రం వరకు ఆనందోత్సవాల మధ్య ఉత్సవాలు జరిగాయి .

## యంత్ర పరికరాలను భద్రపరుచుకోవాలి

*నడిగూడెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్న వ్యవసాయ మోటార్లను పొలాలు, వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటుచేసిన మోటార్లను వ్యవసాయ యంత్ర పరికరాలను భద్రపరుచుకోవాలని ఎస్సై జి. అజయ్ కుమార్ తెలిపారు. రైతులు యంత్ర పరికరాలను తమ ఇళ్ల వద్ద ఉంచుకోవాలన్నారు. దొంగలు ఎత్తుకెళ్లే అవకాశం ఉన్నందున జాగ్రత్త పడాలన్నారు. అదేవిధంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు వైర్లు ప్రమాదవశాత్తు ఎవరికైనా తగిలితే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను బందు చేసుకోవాలన్నారు.

## అస్తవ్యస్తంగా మారిన ఆర్ అండ్ బి రోడ్డు

### తేలికపాటి వర్షానికి అగమాగం అవుతున్న వైనం

### ప్రమాదకరంగా మారుతున్న ప్రయాణం

రామన్నపేట, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)

మండల కేంద్రం నుండి దుబ్బాక మీదుగా మునిపంపుల, పల్లివాడ, ఎన్నారం గ్రామాల వైపుగా వెళ్ళే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పూర్తిగా చెడిపోయి ప్రయాణానికి వీలు లేకుండా అస్తవ్యస్తంగా మారిపోయింది. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి మొదలుకొని దుబ్బాక వైపు వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా గోతుల మయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ రోడ్డుపై ప్రధానంగా కిక్కిరిసిన ప్రయాణికులతో ఆటోలు నిత్యం తిరుగుతుంటాయి, అలాగే ద్విచక్ర వాహనాలు, డీసీఎం, వరి కోత మిషన్లు, జెసిబి లాంటి తదితరుల పెద్దపెద్ద వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. కాగా తేలికపాటి వర్షాలకే ఈ రోడ్లపై ఏర్పడ్డ గుంతలు పూర్తిగా నీటిమడుగులా



మారిపోయి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారి తరచూ వారు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది. ఈ రోడ్లపై ఆధ్యాంతం రైతులు ఒకరి వ్యవసాయ భూముల నుండి మరొకరు పైపులైను ఏర్పాటు చేసుకోవడంతో ఈ రోడ్లను తవ్వి పూర్తిగా గుంతల మయం చేశారని ఇక్కడి ప్రయాణికులు ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కనీసం ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## వాటర్ సర్వీస్ సెంటర్ ప్రారంభించిన పైళ్ళ సోమిరెడ్డి

మోత్కూర్ ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)

యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలి కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన మనోహర వాటర్ సర్వీస్ సెంటర్ ను జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైల సోమిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న స్వయం ఉపాధి సంక్షేమ పథకాలను యువత ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బండారు వేణు, దూపెల్లి శ్రీనివాసు, పట్టణ కాంగ్రెస్



అధ్యక్షుడు గుండగొని రామచంద్ర గౌడ్, మార్కెట్ డైరెక్టర్, ఎండి సమీర్, బయని రాజు, కారు పోతుల వెంకన్న లంకల వేణు జినకల కనకయ్య మెంట నాగేష్ బబ్బురి రమేష్ , ప్రకాష్ రెడ్డి నిమ్మల శ్రీనివాసు బందెల రవి, తదితరులు పాల్గొన్నారు

## పాకిస్తానీ ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)

కశ్మీర్ పెహల్ గాంవ్ లో లష్కరే తోయిబా పాకిస్తానీ ఉగ్రవాదుల దాడిలో 27 మంది హిందువులను చంపినందుకు నిరసిస్తూ ఉగ్రవాదుల దిష్టి బొమ్మను బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ బుధవారం దహనం చేశారు. మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉగ్రవాదులు దాడిలో చనిపోయిన కుటుంబ సభ్యులకు సంఘీ భావం తెలుపుతూ మౌనం పాటించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐడి కార్డ్ లు చూసి హిందువా ...ముస్లిమ్ అని చూసి కాల్పులు జరిపి అమాయక ప్రజలను కాల్చి చంపడం తీవ్రమైన పిరికిపందలని అన్నారు. ఈ హత్యలకు కారణమైన టెర్రరిస్టులను,



టెర్రరిస్టులకు మద్దతిస్తున్న దేశాలను, మనదేశంలో ఉండి పాకిస్తాన్ కు మద్దతుగా మాట్లాడే కుక్కలను, రోడ్డు మీద లాగి కాల్చి చంపాలని, అప్పుడే ఉగ్రవాదులకు బుద్ధి వస్తది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు మజ్జిగ నరేష్, ఎలిమినేటి రమేష్, బొజ్జ పవన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డిని కలిసిన గాదె కవిత నరేందర్ రెడ్డి

బీబీనగర్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)



భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నీ బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి తన జన్మదిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పడమటి సోమవారం గ్రామం లో శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అల్వా మోహన్ రెడ్డి,బీబీనగర్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పిట్టల అశోక్ గారు, బిబి నగర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి, మండల నాయకులు మండల నాయకులు పంజాల బాలరాజు గౌడ్, గుంటిపల్లి లక్ష్మీ నారాయణ, సంకూరి గణేష్,మండల ప్రచార కార్యదర్శి పల్ల శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర శేఖర్ రెడ్డి, పడమటి సోమవారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి ఉస్మాన్, రహీంఖాన్ గూడ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల రామారావు గౌడ్, లక్ష్మీ దేవి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు జిల్కపల్లి బాలరాజ్, రహీంఖాన్ గూడ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు అల్వాల కాటమయ్య గౌడ్, నాయకులు బర్మావత్ రమేష్, సారా లింగం, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, నోముల మహిపాల్ రెడ్డి, సుర కంటి బసవ రెడ్డి, రమేష్, కోటయ్య, భువనగిరి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం జనరల్ సెక్రెటరీ తలబోయిన నిఖిల్ యాదవ్, బి ఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యులు, ఎలిమినేటి శంకర్ రెడ్డి, చింతలసుమన్ రెడ్డి, గోరుకంటి వేణు, బద్దం సురేష్,మహేష్, అజయ్, తలబోయిన జంగయ్య , శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ లో చలివేంద్రం ప్రారంభం

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 23 (ప్రభాత వార్త)

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు వచ్చే రైతుల దాహార్తిని తీర్చేందుకు శ్రీ సాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రైతులకు, హమాలీ కూలీలకు మార్కెట్ కి వచ్చే ప్రజలకు ఉపయోగపడే విధంగా... వారి దాహార్తిని తీర్చాలని సామాజిక దృక్పథంతో శ్రీ సాయి సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలిపురం అరుణ, రంగ స్వామి గౌడ్ ,హమాలీ కూలీలు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## ఇంటర్మీడియట్ నోడల్ అధికారికి సన్మానం

భువనగిరి ,ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)



:మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా 20242025 విద్యాసంవత్సరములో ఉత్తమ ఫలితాలు సాధించడంతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి.రమణి నిజిల్లాకలెక్టర్ఎం.హనుమంతరావు శాలువా కప్పి సన్మానిస్తూ అభినందించారు.202425 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో 6,208 విద్యార్థులకు గాను 3,634 మంది ఉత్తీర్ణత చెంది రాష్ట్రం లో 14 వ స్థానం పొందిందని, అలాగే రెండవ సంవత్సర ఫలితాలలో 5,530 విద్యార్థులకు గాను 3,756 మంది ఉత్తీర్ణత చెంది రాష్ట్రం లో 14 వ స్థానం పొందిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఫలితాలు గత సంవత్సరము కంటే అత్యుత్తమం గా రావడం అభినందనీయమని, అందుకు కృషి చేసిన విద్యాశాఖ అధికారులను అభినందిస్తూ విద్యలో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు నిరంతరం శ్రమించాలన్నారు .

## కరాటే బెల్ట్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రీన్ బెల్ట్ సర్టిఫికెట్లు అందజేత

బీబీనగర్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)



స్టాండర్డ్ షిటోర్యో ఇంటర్ నేషనల్ కరాటే దో ఇండియా ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ పోటీలు బుధవారం మండల కేంద్రంలోని మాంటిస్సోరి గ్రూపు ఆఫ్ స్కూల్ లో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథులుగా కరాటే గ్రేడింగ్ పి. బాలరాజు, షేక్ పర్వేజ్ లు చీఫ్ ఎగ్జామినర్ గా వ్యవహరించి పోటీలలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి గ్రీన్ బెల్ట్ తో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మాంటిస్సోరి విద్యార్థులు నెల్లుట్ల లిఖిత్, హెబా, నితీష్, ప్రణీత్, జశ్వంత్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లహరిచంద్ర అభినందించారు.

## మాజి సర్పంచ్‌ను పరామర్శించిన నాయకులు

వార్కటపల్లి (ప్రభాతవార్త) ఏప్రిల్ 23



ఇటీవలి అనారోగ్యంతో బాధ పడుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని మాధవయడవెల్లి గ్రామ మాజి సర్పంచ్ బొక్క భూపాల్ రెడ్డిని నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి, మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి బుధవారం పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# ఇంటర్‌లో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన ...డా.కోడి శ్రీనివాసులు

*చండూరు,23ఏప్రిల్,ప్రభాతవార్త:*
పదవ తరగతి వరకు గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదివి, ఇంటర్‌మీడియట్ బోర్డు మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ సంవత్సర ఫరీక్ష ఫలితాల్లో విద్యార్థులు స్టేట్‌ర్యాంకులు సాధించించారు. విద్యార్థులు నడికూడ మేఘనశ్రీ తండ్రి నాగాచారి,ఎంపిసిలో విభాగంలో 467/470 మార్కులతో స్టేట్ మూడవ ర్యాంకు సాధించింది.భూతరాజు చంద్రస్మిత తండ్రి రమేష్ 466/470 మార్కులతో స్టేట్ 4వ ర్యాంకును, పాలకూరి ధ్రువిత తండ్రి కిరణ్‌కుమార్ 465/470,జక్కల హేమలత 465/470,కారింగు నిఖిల్ తండ్రి ఆంజయనేయులు 465/470,మురారిశెట్టి తేజస్విని తండ్రి శ్రీనివాసులు 465/470,కె. అనూష 464/470 మార్కులు సాధించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఆవుల దీక్షిత980/1000మార్కులతో స్టేట్ ర్యాంకులు సాధించింది. ఈ సందర్భంగా గాంధీజీ విద్యా సంస్థల్లో బుధవారం ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు విద్యార్థులకు శాలువాకప్పి బహు మతులను అందించి,. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విద్యార్థులంతా 10వ తరగతివరకు గాంధీజీ విద్యాసంస్థలలో చదివి మంచి ఫలితాలు సాధించారని,నేడు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సైతం అదే స్ఫూర్తితో స్టేట్ ర్యాంకులు సాధించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు ఇదేవిధంగా క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపల్ సత్య నారాయణ మూర్తి పులిపాటి రాధిక,ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రతి విద్యార్థి పట్టుదలతో చదవాలి

...హెడ్మాస్టర్ ప్రేమలత

**చింతపల్లి,23ఏప్రిల్,ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి లక్ష్యంతో, పట్టుదల, క్రమశిక్షణతో చదవాలని చౌళ్ల తండా ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత అన్నారు.బుధవారం మండల పరిధిలోని చౌళ్ల తండా ప్రాథమిక పాఠశాలలో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాద్యాయురాలు తన సొంత ఖర్చుతో సైకిళ్లను బహుమతిగా అందజేసినట్లు ప్రేమలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఉన్నత ఉద్యోగాలు సాధిస్తారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చిందన్నారు. ప్రతి సర్కారు బడిలో అన్ని మౌలిక వసతులను కల్పించడంతోపాటు నాణ్యమైన బోధన, డిజిటల్ తరగతుల నిర్వహణతో విద్యార్థులను తీర్చిదిద్దు తున్నారన్నారు. కార్పోరేట్‌కు ధీటుగా కొనసాగుతున్న సర్కార్ బడులలో మౌలిక వసతులు, అనుభవం కలిగిన ఉపాద్యాయులచేమెరుగైన విద్య



అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. బహుమతులు అందజేసిన రమాదేవిని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ సుమతి,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# పభుత్వ పాఠశాలలోనే బంగారు భవిష్యత్తు

...ఎంఈవో నాగేశ్వర్‌రావు

**కొండమల్లేపల్లి,23ఏప్రిల్,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి బంగారు భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాధికారి ఆర్.నాగేశ్వర్‌రావు అన్నారు.బుధవారం పాఠశాల చివరి పనిదినం రోజున 6,7,8,9 తరగతుల విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో నల్లగొండ జిల్లాలోనే కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్ని ప్రతిభాపోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.తల్లితండ్రులు ఖచ్చితంగా తమ పాఠశాలలో పిల్లలను చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్‌తో కలిసి పాఠశాల విద్యార్థులకు




ఎస్‌బిఐ జీరో ఖాతాలను అందజేశారు.అనంతరం బడిబాట కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాద్యాయుడు జనార్ధన్‌రెడ్డి, కట బోయిన శ్రీనివాసులు,జాన్ నాయక్,శ్రీనివాసచారి, శివప్రసాద్‌రెడ్డి, నజీరొద్దిన్, సరస్వతి,సైదానాయక్,శ్రీధర్,పద్మప్రియ,శోభారాణి,బ్యాంక్‌మిత్ర అంకులమ్మ,విద్యార్థులు,బ్యాంకు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉపసర్పంచ్ భీమనపల్లి సైదులు కుటుంబానికి ఆర్థిక సహాయం

*గట్టుప్పల్,23ఏప్రిల్,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ భీమనపల్లి సైదులు ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మరణించారు.అతని కుటుంబానికి మానవతాధృక్పదంతో గ్రామస్తులు 2లక్షల 38వేల రూపాయల ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఐలయ్య, గూడపు యాదయ్య, మోగుదాల నరేష్,గజ్జి వెంకటరమణ, తోకల నరసింహ, శంకరప్ప, భీమనపల్లి యాదయ్య,వెంకట్ మారయ్య, తోకల యాదయ్య, సుధాకర్,నగేష్,శంకర్,రామస్వామి,విజేందర్,శేఖర్‌బాబు,చందా వెంకటేశం, వీరమల్ల శేఖర్,వీరమల్ల అశోక్, సురిగి శంకరయ్య,దాసరి రమేష్, కిషన్ నాయక్,తోకల యాదయ్యయ,దోమల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రసన్న రాజ్

*కట్టంగూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన టిఆర్ఎస్ జిల్లా నాయకులు పాదూరి శిశుపాల్ రెడ్డి కుమార్తె వివాహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్న రాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఏడుకొండలు, పార్టీ నాయకులు చిట్యాల రాజిరెడ్డి, పిన్నపురెడ్డి జాన్ రెడ్డి, నర్సింహ, దొమ్మాటి శ్రీను, తండు సోములు తదితరులు పాల్గొన్నారు.




# వేసవి తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

..ఎంఈవో అంజయ్య

**చింతపల్లి,23ఏప్రిల్,ప్రభాతవార్త:** వేసవి సెలవులలో ప్రైవేట్ విద్యా సంస్థలు తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎంఈవో నీరుడు అంజయ్య అన్నారు.బుధవారం ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నేటినుండి జూన్ 11 వరకు పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించిందని తెలిపారు. వేసవి సెలవులలో ప్రైవేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్ప వన్నారు. అడ్మిషన్స్ కొరకు ఉదయం 9 గంటలలోపు ముగించుకోవాలని, హంగు ఆర్భాటాలు ఉండరాదన్నారు.మే నెలలో ఉపాద్యాయులకు వృత్యంతర శిక్షణ ఉంటుందని, ఉపాద్యాయు లందరూ అందుబాటులో ఉండాలని తెలిపారు.



# రేపు ఏకాదశి మహాయజ్ఞం

*కట్టంగూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

వార్షిక ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు స్థానిక లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో మహా యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి శ్రీరామడగు శ్రీనివాస్ శర్మ తెలిపారు. పూజలో పాల్గొనే భక్తులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# వివాహం మహోత్సవం లో పాల్గొన్న దైద రవీందర్

*ప్రభాతవార్త కేతేపల్లి ఏప్రిల్ 23*



ఈరోజు నకిరేకల్ నియోజకవర్గం కొర్లపహాడ్ గ్రామానికి చెందిన హైకోర్టు అడ్వకేట్ గుండ్లపల్లి లక్ష్మి నర్సింహారావు కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆ దైవ రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఈ కార్యక్రమంలో కొర్లపహాడ్ మాజీ సర్పంచి కుమ్మరి నాగయ్య, కోర్ల పహాడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, భయ్యా అంజయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సీతారామరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొల్లెపల్లి అంజయ్య, నాదం, సందీప్ హోటల్ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ సైట్ స్కూల్ నుసందర్శించిన జిల్లా కలెక్టర్

*చొప్పదండి ప్రభాతవార్త*

చొప్పదండి మండలం లోని ఇటుక బట్టీల కార్మికుల పిల్లల వర్క్ సైట్ స్కూలు జిల్లా పాలనాధికారి పమేల్ల సత్పతి బుధవారం సందర్శించారు. వారు పిల్లలతో పాఠశాలలో మధ్యాహ్న భోజనం యూనిఫార్మ్ ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆంగ్ల మా ధ్యమము లో బోధిస్తున్నందుకు సంతోషం వెలిబుచ్చారు. మే నెలలో కూడా ఈ పాఠశాల నడపాలని ఆదేశించారు. వీరి వెంట మండల తాసిల్దార్ నవీన్ కుమార్ మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేశం శ్రీనివాస్ సి ఆర్ పి రమేష్ పాల్గొన్నారు

# చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలాంటిది భూభారతి చట్టం

### భూములకు సంబంధించిన అనేక సమస్యలకు పరిష్కారం - కలెక్టర్





**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 23** భూములకు సంబంధించి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండల కేంద్రం లో భూ భారతి 2025 చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా స్థానిక రైతులు లేవనెత్తిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వాటి పరిష్కారం దిశగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతుల భూములకు సంబంధించిన సవరణలకు అవకాశం ఉందని, అంతేగాక ప్రతి సంవత్సరం భూముల రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే కింది స్థాయిలో తప్పులు జరిగినా లేదా అన్యాయం జరిగిన పై స్థాయికి అప్పీల్ కి వెళ్లేందుకు భూ భారతిలో అవకాశం కల్పించబడిందని, ధరణి ఉన్న సమయంలో కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. మోకాపై ఉన్న రైతులకు హక్కులు ఉండాలన్నది భూ భారతి ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. భూ భారతి లో 99 శాతం భూ సమస్యలు తహసిల్దార్ వద్దనే పరిష్కరించబడతాయని అన్నారు. అంతేకాక వారి భూములను జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందని, అందులో హద్దులు నిర్ణయిస్తూ మ్యాప్ తో సహా వివరాలన్నింటిని ఆన్లైన్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతు మోకా మీద ఉండి, భూదార్ ఐడి కార్డు ఉంటే రైతుల భూములకు ఎలాంటి డోకా లేదని తెలిపారు. భూ భారతి లో రికార్డులు సైతం సవరించేందుకు అవకాశం ఉందని తెలిపారు. జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుందని ఆమె చెప్పారు. సాదా బైనామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసే అవకాశం ఈ చట్టంలో ఉందన్నారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వర్లు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఆర్ఐ తరుణ్, నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, బండ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

### దాతలకు కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 23** మన ఊరు మన గుడి అన్న చందాన మన ఊరిలోని గుడిని అభివృద్ధి పరిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందుకు పట్టణ కేంద్రానికి చెందిన మాజి జడ్‌పిటిసి, మాజి సర్పంచ్ నడింపల్లి అంజమ్మ జగన్ నిలిచారని నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ అన్నారు. బుధవారం మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్ నడింపల్లి అంజమ్మ జగన్ శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవాలయానికి షెడ్డు నిర్మాణం కొరకు రూ 2,00,000/అక్షరాల రెండు లక్షల రూపాయలు విరాళంగా దేవాలయ కమిటీవారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ కీ॥శే॥నడింపల్లి జగన్ గతంలో కూడా అత్యంత పురాతనమైన మన దేవాలయ అభివృద్ధికి ఎంతగానో సహకరించారని, ఆలయ పునర్‌నిర్మాణానికి సహకరించారని అన్నారు. ఆయన చేసిన సేవలను కొనసాగిస్తూ ఆయన సతీమణి అంజమ్మ నూతనంగా నిర్మితమైన ఆలయ అభివృద్ధికి సహకరించడానికి ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమైనదని అన్నారు. వారి దాతృత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా పట్టణానికి చెందిన ప్రముఖులు వ్యాపారస్తులు, విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్న వారు, వారి కుటుంబ సభ్యులు కూడా ఆలయ అభివృద్ధికి ముందుకు రావాలని ఆయన కోరారు. దాతల కుటుంబ సభ్యులకు వేణుగోపాల స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని చైర్మన్ మరియు కమిటీ సభ్యులు కోరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్థులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో 467 మార్కులతో పేదింట్లో మెరిసిన సరస్వతి పుత్రుడు

చిట్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ఇంటర్ ఫలితాల లో పేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన విద్యార్థి 467 మార్కుల తో మెరిశాడు. చిట్యాలకు చెందిపువ్వటి వెంకటేశ్వర్లు జ్యోతి ల కుమారుడు సరస్వతి పుత్రుడు సాయిప్రతాప్ ఇంటర్ నల్లగొండ మండలం చర్లపల్లి లోని ళీళి కళాశాల లో ఎంపీసి మొదటి సంవత్సరం చదువు తున్నాడు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో సాయిప్రతాప్ 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి శభాష్ అనుపించుకున్నాడు. తండ్రి చిట్యాల మండలం వట్టిమర్తి లోని ఉదయ్ ఇండస్ట్రీస్ లో గుమస్తా గా చేస్తుండగా తల్లి చిట్యాల లోని భారత్ కిరాణం లో పనిచేస్తుంది. ఇద్దరు పనిచేస్తూ కుమారుడు మంచిగా చదవాలని ప్రైవేట్ కళాశాల లో చదివిస్తున్నారు. 467 మార్కులు సాధించిన సాయిప్రతాప్ ను తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు అభినందించారు.

## ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 23



నార్కట్ పల్లి పట్టణానికి చెందిన మంద నగేష్ అకాల మరణం చెందడం తో వారికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందిచారు నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెరిపోతుల భరత్. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, లింగాల రాములు, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్‌కె సమ్మద్, బోడ శంకర్, జెనిగా శంకర్, జిల్లా రమేష్, గెల్లి మల్లేష్, దైద నాగరాజు, జిల్లా చిన్న, దేశాపాక నర్సింహా తదితరులు పాల్గొన్నారు.




## కేతేపల్లి లో కనిపించని తొమ్మిదో వార్డు సిసి రోడ్డు.....!!

### చూసి చూడనట్లు అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది...!!





**ప్రభాతవార్త కేతేపల్లి ఏప్రిల్ 23** నల్గొండ జిల్లా కేతేపల్లి మండల కేంద్రంలోని రేగుల గడ్డ కాలనీ 9వ వార్డులో గత ఆరు నెలల నుండి డ్రైనేజీ కాల్వలో చెత్తాచెదారంతో, నిండిపోవడంతో ఇండ్ల నుండి వచ్చే మురికి నీరు సీసీ రోడ్డుపై వచ్చి బురదమయం అవుతున్నది, ఎన్నిసార్లు గ్రామ పంచాయతీ వారికి విన్నపించుకున్న పట్టించుకునే నాధుడే లేడని ప్రజలు వాపో తున్నారు, ఈ డ్రైనేజీ పారిశుధ్యంచేయకపోవడంతో ఈగలు, దోమలతో, కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు, ఈ మురికి నీరు తాగునీటి నల్ల మెయిన్ గేటు వాల్ దగ్గర ఉండడంతో ఈ నీరంతా తాగునీటి పైపులైన్లు లీక్ కావడంతో ఈ నీరు సేవించినట్లయితే అనారోగ్యం పాలు అయ్యే అవకాశం ఉంది, వెంటనే అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యం సమాజ శ్రేయస్సుకు చాలా ముఖ్యం, కాబట్టి , వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నది, ఇతర ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది, గ్రామ పంచాయతీ అధికారులపై తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కేతేపల్లి తొమ్మిదవ వార్డు కాలనీవాసులు కోరుకుంటున్నారు.

## ఉగ్రవాద దిష్టిబొమ్మ దగ్ధం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 23



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఆర్ట్స్ కళాశాల వద్ద ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షులు హనుమాన్ మాట్లాడుతూ హిందూ పర్యాటకులే లక్ష్యంగా జమ్మూ కాశ్మీర్ లో లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు పిల్ల కాకి అయినటువంటి టిఆర్ఎఫ్ ఉగ్రవాదులు ఆర్మీ యూనిఫామ్ లో వచ్చి మతం అడుగుతు కాల్పులు జరిపి అతి కిరాతకంగా చంపేశారన్నారు. ప్రశాంతంగా మారిన కాశ్మీర్ లో ఉగ్రవాదులు చొరబడి 27 మంది అమాయక హిందువుల ప్రాణాలు తీసారన్నారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఉగ్రవాదులను వదిలిపెట్టకుండ బహిరంగంగా ఉరితీసి ఉగ్రవాదాన్ని హతమార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎల్లప్పుడూ సెక్యూలర్ అని చెప్పుకోబడే మేధావులు, రాజకీయ నాయకులు ఈ సంఘటన పైన ఎందుకు నోరు తెరువట్లేదని ప్రశ్నించారు. ఇకనైనా హిందవులు మేలుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీస్ కో కన్వీనర్ మోనేశ్వర్ చారి, యూనివర్సిటీ ఉపాధ్యక్షులు సూర్య, విజయ్, యూనివర్సిటీ సంయుక్త కార్యదర్శి వెంకటేష్, విద్యార్థి నాయకులు దినేష్, జావేద్, మహేందర్, ప్రదీప్, లోకేష్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములకు రక్షణ కవచముల భూభారతి చట్టం

**నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం**

**నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**కట్టంగూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త** భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచంలా పనిచేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. భూభారతి చట్టం 2025 పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా, బుధవారం కట్టంగూరు మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణ లో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ఎలాంటి అన్యాయాలకు, అవకతవకులకు తావు లేకుండా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఇది వరకు ఉన్న ధరణి పోర్టల్ లో అధికారులకు నామ మాత్రపు అధికారాలు ఉండేవని, దీనివల్ల అటు రైతులు, ఇటు ఆధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అలాంటి పద్ధతిని పూర్తిగా పునరుద్ధరించి భూ భారతి ద్వారా పూర్తిస్థాయిలో హక్కులు కల్పించే అవకాశాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు .పలు రాష్ట్రాల ఆర్.ఓ.ఆర్ చట్టాలను అధ్యయనం చేసిన తర్వాత కొన్ని నెలల పాటు అందరితో సమాలోచనలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. ధరణి కొద్ది మంది వ్యక్తుల చేతుల్లోనే ఉండేదని, అలా కాకుండా తప్పులు లేని సమగ్ర చట్టం తేవాలని ప్రభుత్వం సంకల్పించి చెప్పిన మాట ప్రకారం భూ భారతి చట్టం తెచ్చిందన్నారు. భూ భారతి చట్టంలో రైతుల సమస్యల ను పరిష్కరించడమే కాకుండా, ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ను ప్రభుత్వం ఇస్తుందని, దీనివల్ల భూముల వివరాలన్నీ తెలుస్తా యన్నారు. అంతే కాక, భవిష్యత్తులో రైతుకుండే భూముల హద్దులతో సహా, మ్యాపింగ్ చేసి ఆన్ లైన్ లో ఉంచడం జరుగుతుందన్నారు. రైతుల భూముల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారులను గ్రామాలకు పంపించి పరిష్కరించు నున్నదని వెల్లడించారు. ప్రభుత్వమే లైసెన్స్ సర్వేయర్లను ఏర్పాటు చేసి భూములను సర్వే చేయించనుందని,భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులకు సహకరించాలని కోరారు.

**నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ...** భూములకు సంబంధించి ఏమైనా తప్పులు ఉన్నట్లయితే సవరించే బాధ్యత రెవెన్యూ శాఖదని, గతంలో ధరణిలో మాదిరి కాకుండా భూ భారతి చట్టంలో ఎవరైనా తప్పు చేస్తే ఉద్యోగం నుండి తొలగించే అధికారం ఉందని తెలిపారు. గతంలో ప్రభుత్వానికి దక్కాల్సిన భూములను కొద్ది మంది చేతుల్లో ఉంచుకున్న అంశంపై ఆమె మాట్లాడుతూ వాటన్నింటినీ సవరించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. ధరణిలో సివిల్ కోర్టుకు తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ అవసరం లేదని, తహశీల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతా యని తెలిపారు. ఆన్ సైన్డ్ ఖాతాలు, రికార్డుల నిర్వహణ భూ భారతిలో ఉందని తెలిపారు. ధరణిలో స్వీకరించిన దరఖాస్తులన్నింటినీ భూ భారతిలో పరిష్కరిస్తామని, జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయిలో అమలులోకి రానుందని తెలిపారు.

ఈసందర్భంగా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ ఆర్.డి.ఓ గారాల అశోక్ రెడ్డి, కట్టంగూర్ మండల తహసిల్దార్ గుగులోతు ప్రసాద్ లు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. కాగా రైతులు గడుసు శంకర్ రెడ్డి , గద్దపాటి దానయ్య, నాగేశ్వరరావు తదితరులు మాటా ్లడారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీలు రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కొండ లింగ స్వామిగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ద సుక్కయ్య గౌడ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలి

**రైతులు, కొనుగోలుదారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేసి**

**ధాన్యం కొనుగోలు వేగవంతం అయ్యేలా చూడా లి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



· **నల్గొండ. ప్రభాతవార్త .ఏప్రిల్ 23** బుధవారం ఆమె నల్గొండ మండలం గట్టు కింది అన్నారం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో డీసీఎంఎస్ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ కేంద్రంలో సుమారు 150 కుప్పలు ధాన్యం రాగా, ధాన్యం తక్షణమే కొనుగోలు వేగవంతం చేసి మిల్లులకు పంపించేందుకు చర్యలు తీసుకున్నారు. ఒకేసారి ధాన్యం కుప్పలన్నీ సరైన తేమశాతం కలిగి రావడం,అయితే తాలుతో రావడం,అదే సమయంలో ఎక్కువ లారీల అవసరాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించేందుకు అక్కడినుండే మిల్లర్లు,లారీ కాంట్రాక్టర్ తో మాట్లాడి లారీలు ఏర్పాటు చేయించారు.తాలు విషయమై రైతులతో ఆమె మాట్లాడుతూ తాలు,తరుగు లేకుండా సరైన తేమ శాతం తో ధాన్యాన్ని తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించడం జరుగుతుందని తెలిపారు .మిల్లర్లు ఎలాంటి ఆటంకాలు లేకుండా వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు. అప్పటికప్పుడే ఆమె సుమారు 30 లారీలను ఏర్పాటు చేయించి 60 కుప్పలు కొనుగోలు కేంద్రం నుండి పంపించే విధంగా చర్యలు తీసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెలుగుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సైతం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా చేయాలని, అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉండాలని, రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు కౌన్సిలింగ్ చేయాలని మిల్లర్లు, రైతులు, కొనుగోలుదారులు అందరు సమన్వయంతో పనిచేసి రబీ ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పారు. నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్ తదితరులు ఉన్నారు

# విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**కట్టంగూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త** సాంకేతిక కంప్యూటర్ విద్యను ప్రజలందరికీ అందుబాటులో తెచ్చి కంప్యూటర్ విద్యను మరింత విస్తృత పరిచే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు కంప్యూటర్ సరఫరా చేసిందని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూరులో నూతనంగా ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మండల విద్యాధికారి అంబటి అంజయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను కూడా అందుబాటులోకి వస్తుందని, మారుతున్న కాలానుకు అనుగుణంగా విద్యార్థులు విద్యను అభ్యసించాలని తెలిపారు. శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతుంది దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుం దని, పాఠశాలలో టీచర్ పోస్ట్ లు ఖాళీలు లేకుండా అన్నింటినీ భర్తీ చేశారని, మండలానికి ఒక ఎంఈఓ ను కూడా నియమించారని తెలిపారు. మండల కేంద్రంలోని ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నాలుగు గదులు నిర్మాణం జరుగుతున్నాయని, జూన్ నాటికి అవి అందు బాటులోకి వస్తాయని, తద్వారా పాఠశాలలో తరగతి గదుల కొరత తీరుతుందని విద్యార్థుల సంఖ్యను మరింత పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ద్వారా కంప్యూటర్ విద్యను విద్యార్థులు అందరూ నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో మండల తాసిల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీవోలు పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కొండ లింగస్వామి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు మార్కుల మెమోలు, ప్రగతి పత్రాలను ప్రధానోపా ధ్యాయులు అంబటి అంజయ్య తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా సంస్కృతిక కార్యక్రమములు



నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో ఘనంగా వార్షి కోత్సవాన్ని ఉల్లాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొంక ఆందోని, పిడి విజయకుమార్, అబ్దుల్ గపూర్, చిన్ని శ్రీనివాస్, సునంద, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.







# ప్రతిభావంతులను అభినందించిన పెద్ది బాలుగౌడ్

*కట్టంగూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన మండల కేంద్రానికి చెందిన బాలికలను పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ సీనియర్ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్ అభినందించారు. కాగా ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన మోటర్ మెకానిక్, రైతు బిడ్డ చెరుకు వెంకన్న శంకరమ్మ కూతురు చెరుకు సిరి ఇంటర్మీడియట్లో 992 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి 10 ర్యాంకులో నిలవగా, మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బుడిగె సైదులు గౌడ్ అనూష దంపతుల కుమార్తె బుడుగ జాహ్నవి ఇంటర్మీడియట్ బైపీసీలో 990 మార్కులతో రాష్ట్రంలోనే టాప్ 10 ర్యాంకులో నిలవగా, మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన డ్రైవర్ కానుగు రాంబాబుగౌడ్,రేణుక ల కుమార్తె కానుగు అక్షయగౌడ్ 984 మార్కులు సాధించింది. కాగా వీరందరినీ పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహ గౌడ్ అభినందించారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా ఉన్నతవిద్యను అభ్యసించి స్థిరపడాలని ఆకాంక్షి ంచాలి. వీరికి పెద్ది ఫౌండేషన్ తరపున ఎల్లవేళలా సహాయ సహకారం ఉంటుందని వెల్లడించారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘన నివాళులు

*కట్టంగూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

కాశ్మీరంలోని పహల్గం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిలో చనిపోయిన భారత పౌరులకు నివాళులు అర్పిస్తూ బీజేపీ కట్టంగూర్ మండలపార్టీ అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో కట్టంగూర్ మండలం కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గోలి ప్రభాకర్, జిల్లా నాయకులు పులకరం శంకర్, పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్, కోమటి భాస్కర్, పాదూరి వెంకటరెడ్డి, చెరుకు నాగరాజు, నర్సింగ్ సుధాకర్, అంతటి రాజు, పులకరం గోపి, నకిరేకంటి లక్ష్మి, ముదుసు శంకర్, జలెందేర్ చారితదితరులు పాల్గొన్నారు.



# సహకార అక్రమాలపై డిసిసిబి చైర్మన్ ఆరా

**-కుదిపేసిన కథనాలు-దోషులను వదిలేది లేదని అంతర్గత సమీక్షల్లో హెచ్చరిక**
**-అవినీతిపరుల్లో గుబులు-తీగ లాగితే కదులుతున్న డొంకలు**
**-కీలక ప్రొసిడింగ్స్ ఫైల్స్ మాయం! -ఎక్కడికి దారి తీస్తుందోనన్న భయం**
**-జిల్లా సహకార శాఖలో మాయమైన ఏడేళ్లుగా క్యాష్ బుక్కులు**
**-తలలు పట్టుకుంటున్న ఉన్నతాధికారులు-అడ్మినిస్ట్రేషన్ చార్జీల పేరిట రూ.లక్షలు గోల్‌మాల్**

భువనగిరి - ప్రభాతవార్త

తీగ లాగితే సహకార శాఖలో అవినీతి డొంకలు కదులుతున్నాయి. ఇంత కాలంగా ఇష్టారాజ్యంగా వ్యవహారించిన అక్రమార్కుల ఆటలు ఆగనున్నాయి. సహకార శాఖలో పేరుకపోయిన అవినీతిని కుకటి వేళ్లతో పెకిలించేందుకు డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. అడ్డగోళు వ్యవహారాలు, నిబంధనలను తుంగలో తొక్కుతూ, తమ సొంత నిర్ణయాలతో సహకార సంఘాలను నిర్వీర్యం చేసిన అధికారులు, సిబ్బంది భరతం పట్టేందుకు డిసిసిబి చైర్మన్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సహకార సంఘాల్లో చోటు చేసుకుంటున్న అక్రమాలపై తనదైన శైలిలో కూపీ లాగుతున్నారు. ఒకవైపు గతంలో మూతబడి పక్కనే ఉన్న సహకార సంఘంలో విలీనమైన పూర్వపు ప్రాథమిక సహకార సంఘాలను పునర్వీవం పోసేందుకు ప్రయత్నాలు చేస్తూంటే అవినీతి తిమింగళాల తీరుతో యాదాద్రి భువనగిరి జిల్లాలో సహకార శాఖపై మచ్చ ఏర్పడటంతో డిసిసిబి చైర్మన్ తీవ్ర ఆగ్రహంతో మండిపడుతున్నట్లు తెలియవచ్చింది. అవినీతి జరిగిన తీరును తెలుసుకుని చైర్మన్ నిస్టేస్టుడు అయినట్లు సమాచారం. ఇటీవల వార్త వరుస కథనాలతో పారదర్శకమైన విచారణకు ఆదేశించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది. దీంతో ఇంత కాలం సహకార శాఖలో కీలక విభాగాల్లో పట్టుండి ఆడిదే ఆటగా.. పాడిండే పాటగా వ్యవహారించిన అక్రమార్కుల బంగారాన్ని పెకిలించేందుకు జిల్లా చైర్మన్ రాష్ట్ర సహకార శాఖలో ఉన్న కీలక ఉన్నతాధికారులతో విచారణ జరిపించేందుకు సమాయత్తం అవుతుండటంతో అక్రమార్కులకు దడ పుట్టింది.

ఇదిలా ఉండగా గత ఏడేళ్ల నుంచి ధాన్యం కొనుగోళ్ల పేర వచ్చే కమీషన్లల్లో జిల్లా సహకార శాఖకే రూ.2.5 శాతం నిధులను జిల్లా స్థాయిలోనే దారి మళ్లింపులు జరుగుతున్నాయి. ఉదాహారణకు 2019-20 రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలు నిర్వహించినందుకే ప్రభుత్వం సహకార సంఘాలకు రూ.4,7,93,506లు జమ చేస్తే అందులో నుంచి రూ.10,19,837లు జిల్లా సహకార శాఖ అధికారులే జిల్లా స్థాయిలోనే నిధులను అడ్మినిస్ట్రేషన్ పేరిటన దారి మళ్లించారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇలా ఎనమిదేళ్ల నుంచి సహకార శాఖలో అడ్మినిస్ట్రేషన్ పేరిట రూ.లక్షలు దారి మల్లుతున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దారి మల్లించిన నిధులతో కనీసం ఏ ఏ అవసరాలకు ఖర్చులు చేపట్టారో జిల్లా సహకార శాఖలోనే క్యాష్‌బుక్‌ల వివరాలను నమోదు చేయకపోవడం వెనుక భారీ స్థాయిలో నిధులు చేతులు మారాయన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. లక్షల రూపాయల్లో సహకార సంఘాల్లో నిధులు దుర్వినియోగం జరుగుతూ సహకార వ్యవస్థకే మచ్చ తెస్తున్న అక్రమార్కుల భరతం పట్టాల్సిన జిల్లా ఉన్నతాధికారులు కార్యాలయాలు దాటి క్షేత్ర స్థాయిలోకి అడుగులు పెట్టలేకపోతుండటంతో అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. కాగా సహకార సంఘాల పరిధిలో 1964 సహకార చట్టంలోని 39(1)డి కి లోబడి నిర్మాణాలు చేపట్లాల్సి ఉన్నప్పటికీ వాటి జోలికి వెళ్లకుండా నిబంధలను తుంగలో తొక్కుతూ కొన్ని సహకార సంఘాల నిర్వాహకులు తమ పేరిటనే తీర్మాణాలు చేసుకుంటూ నిధులను దర్జాగా ప్రభుత్వ ఖజానా నుంచి డ్రా చేస్తున్నా ఆడిట్ అధికారులు నోరు మెదకపోతుండటం గమనార్హం.

# వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## ప్రత్యేక నగగ్రహ పూజలు,శని పూజలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 23

మండలంలోని గోపలాయిపల్లిలో కొలువైఉన్న హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగో స్వామి దేవస్థానము నందు గల రామలింగేశ్వర స్వామి (శివాలయం) ప్రాంగణంలోని నవగ్రహ మండపము యందుగల నవగ్రహ పూజలు చేయుటకు అరుదుగా వచ్చే శని త్రయోదశి 26/04/2025 శనివారం రోజున మరియు 10/05/2025 శనివారం రోజు ప్రత్యేకమైన నవగ్రహ పూజలు నవగ్రహ దోషములు ఉన్న భక్తులచే శని పూజలు మరియు నవగ్రహ పూజలు జరిపించుటకు విస్తృతమైన ఏర్పాట్లు గావించబడినవికావున భక్తులు నవగ్రహములు మరియు ఇతర గ్రహముల వలన కలుగు సమస్త దోషములను నివారించుటకొరకు 26/04/2025 శనివారం రోజు మరియు 10/05/2025 శనివారం రోజు నిర్వహించే పూజా కార్యక్రమాలలో పాల్గొని గ్రహశాంతి పొందాలని కోరారు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు,ఆలయ అర్చకులు.పూజా కార్యక్రమాలలో భాగంగా ఈ క్రింది పూజలు గోత్రనామార్చన,లఘు వ్యాస శైలభిషేకం, ఉదకాభిషేకం, పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామార్చ ,ననవగ్రహ పూజలన్నింటికి కలిపి దేవస్థాన టికెట్ 516/ ద్రవ్యములు భక్తులే తెచ్చుకొనవలెనని, శని త్రయోదశి పూజలు ఉదయం 6:00 గంటల నుండి ప్రారంభించబడునని తెలిపారు. దేవాలయముకు భక్తులు స్వయముగా రాని పరిస్థితుల్లో దేవాలయ కార్యాలయంలో 1016/ చెల్లించి రసీదు పొందిన వారి పేరు గోత్రనామాలతో శని, నవగ్రహ పూజలు జరిపించ బడునని తెలిపారు.

# సత్యసాయి పేరిట సేవాకార్యక్రమం అభినందనీయం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 23

శ్రీ సత్యసాయి పేరిట భజన మండలి సభ్యులు చేపట్టే సేవాకార్యక్రమాలు అభినందనీయమని నార్కట్ పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. భారతి అన్నారు. శ్రీ సత్యసాయి బాబా 100వ జన్మదినోత్సవం పురస్కరించుకొని ఆరాధన దినోత్సవం సందర్భంగా బుధవారం బిసి కాలనీ లోని ప్రాథమిక పాఠశాల లో సత్యసాయి చిత్రపటానికి పూలమాల వేసి పూజ చేశారు.విద్యార్థులకు చిట్యాల సత్యసాయి భజన



మండలి ఆధ్వర్యంలో పులిహోర, బిస్కెట్ పాకెట్లు, మిఠాయిలు,చెప్పులు పంపిణీ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పులిహోర పంపిణీ చేశారు. సత్యసాయి బాబా పరులకు ఇతోదికంగా సేవ చేయాలని సూచించారని అయన కూడా ఎన్నో సేవాకార్యక్రమాలను చేపట్టారన్నారు. సత్యసాయిని స్మరించుకుంటూ భజన మండలి సభ్యులు చేసే సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమం లో మేడిశెట్టి ఝాన్సీ, చందా నాగలక్ష్మి, జ్యోతి, పద్మజ, జయ స్పందన, జనమ్మ, ధనమ్మ, పద్మ, చక్రమ్మ,వేణుమాధవ్, ప్రధానోపా ధ్యాయులు డి. భారతి, భాను, విజయలక్ష్మి, జయ, స్వప్న, వెంకట్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రేగట్టె పరామర్శ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 23

పట్టణ కేంద్రానికి చెందిన మంద నగేష్ అనారోగ్యంతో అకాల మరణం చెందగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళిలు అర్పించి కుటుంబ సభ్యులను పరిమర్శించారు జిల్లా గ్రంధాలయం సంస్థ మాజీ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి.ఆయన వెంట నార్కట్ పల్లి తాజా మాజీ మండల పరిషత్ అధ్యక్షులు సూది రెడ్డి నరేందర్ రెడ్డి, బ్రాహ్మణ వెళ్ళాంల తాజా మాజీ ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య ఉన్నారు.

## ఉగ్రదాడిలో అమరులకు జనసేన పార్టీ నేతల నివాళి



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

దేశంలోని కాశ్మీర్‌లో పహల్గాం ప్రాంతంలో టూరిస్ట్‌లపై ఉగ్రవాదులు తుపాకులతో దాడి చేయడం ద్వారా చనిపోయిన అమరులకు సంతాప సూచకంగా హుజూర్‌నగర్ పట్టణంలో ఇందిరాచౌక్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి వారి మృతికి సంతాపం తెలిపారు. జనసేన పార్టీ జిల్లా నాయకులు ఎస్‌కె. హసన్‌మియా, సైదులుయాదవ్‌లు మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్య హేయమైనదని, అమాయకులను చంపి రాక్షసానందం పొందే తీవ్రవాదులకు సరైన గుణపాఠం చెపుతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తీవ్రవాదులను అణిచివేయడంతో పాటు దాడుల్లో గాయపడ్డ వారికి ఉచిత మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రాజు,గోపి,మహేష్, రవి,ఆదిత్య,చారి,అ ల్లావుద్దీన్,ఉదయ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతో స్వతంత్రంగా ఎదగాలి



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ప్రజా పోరాటాలతోనే సిపిఎం పార్టీని స్వతంత్రంగా ఎదిగేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మికోరారు. బుధవారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి సిపిఎంపార్టీ నియోజకవర్గ నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులు బిజెపి పాలనలో పెరిగిపోయారని అన్నారు. సెకు ్యలర్ పార్టీలన్నీ ఐక ్యంగా కేంద్రంలోని మతవాద పార్టీ ప్రభుత్వం బిజెపిపై పోరాడటానికి సిద్ధం కావాలన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ అడుగు జాడల్లో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఒకే భాష,ఒకే మతం, ఒకే ఎన్నిక నినాదంతో దేశాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. సిపిఎం పార్టీ ఇటీవల ప్రజా పోరాటాల విషయంలో 15 అంశాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని నిర్ణయించిందని, ఆ దిశగా నాయకులు కదలాలన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలను రద్దు చేయాలని, మోళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార ్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి,నాయకులు నాగారపు పాండు,దుగ్గి బ్రహ్మం,భూక్య పాండునాయక్,పోసనబోయిన హుస్సేన్,మాలోతు బాలునాయక్,తంగెళ్ల వెంకటచంద్ర,శీలం శ్రీను,ఎలక సోమయ్యగౌడ్, పాశం వెంకటనారాయణ,తుమ్మకొమ్మ యోనా,రేపాకుల మురళి, సైదయ్య,భిక్షం,నర్సి ంహాచారి,వీరస్వామి,మీగడ రాములు,ఎల్లంశెట్టి వీరస్వామి,పర్వతాలు,కిశోర్,వెంకటేశ్వర్లు,గోపరాజు,లక్ష్మయ ్య ,ముసిని శంభయ్య,తిరపయ్య,వేణు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 23

ఎస్‌ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు వాల్ పోస్టర్లు మహాత్మ గాంధీ యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ అరుణ ప్రియా చేతుల మీద విడుదల చేయడం జరిగింది .ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎస్‌ఎఫ్ఐ నాయకులు కే .రవికుమార్, సంపత్ అభినయ్, సౌమ్య ,అమూల్య, నవ్య, నాగరాజు, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొని కోరారు.

## నగేష్ మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 23

నార్కట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన మంద నగేష్ అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాల మంజుల సైదులు యాదవ్ తదితరులు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## ఓరుగల్లు కు గులాబీ దండు కట్టాలి

త్రిపురారం.ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ప్రభుత్వం ఎండ కట్టేందుకు ఈ నెల 27న వరంగల్ పట్టణంలో నిర్వహించనున్న పార్టీ రజతోత్సవ మహాసభకు ప్రతి పల్లె నుండి భారీగా గులాబీ దళం దండు కట్టి బయలుదేరాలని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు, బారాస నియోజకవర్గ ఇన్చార్జ్ నోముల భగత్ కుమార్ అన్నారు. రజతోత్సవ సభ విజయవంత కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఫంక్షన్ హాల్లో నాయకులు, ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలన గతి తప్పిందని, హైడ్రా పేరుతో పేద ప్రజల జీవితాలు నాశనం చేసి, ప్రభుత్వ భూములు అమ్మకాల పేరుతో రాష్ట్రాన్ని దివాలా తీసే రైతు రుణమాఫీ తదితర హామీల అమలులో విఫలమై ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వంపై ప్రజా పక్షాన పోరాడుతూ వారికి అండగా నిలిచిందుకు పార్టీ ముందుంటుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంకె న చిన్న కోటిరెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు భారీ జన సమీకరణతో పార్టీ శ్రేణులను సమీకరించి ప్రతి పల్లెలో గులాబీ జెండా రెపరెపలాడేలా ఈనెల 27న ఉదయం 8 గంటలకు హాలియా పట్టణానికి చేరుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, మాజీ ఏఎంసీ చైర్మన్లు బాబురావు నాయక్, జానయ్య , పార్టీ మండల మాజీ అధ్యక్షులు, స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, మండలఅడహాక్ కమిటీ సభ్యులు మడుపు వెంకటేశ్వర్లు, రాయిన బోయిన వెంకన్న యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, బైరం కృష్ణ, కలకొండ వెంకటేశ్వర్లు, సుశీల్ నాయక్, నాయకులువెంకటే రెడ్డి, వనజా రెడ్డి,కాం తా రావు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భాగస్వామ్యతో బడిబాట

త్రిపురారం. ప్రభాతవార్త



పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యను చేరువ చేసే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు ప్రజా భాగస్వామ్యంతోనే బడిబాట కార్యక్రమం విజయవంతం చేయవచ్చని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని బెజ్జికల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతతో ఇంటింటికి తిరిగి వాడు వీడు పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించేలా కృషి చేయాలనన్నారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పలు సదుపాయాలపై ఫ్లెక్సీలు, కరపత్రాలు, వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. విపత్తు నిర్వహణ చర్యలు భాగంగా ఉదయం 7 నుండి 9:30 గంటల వరకు ఈ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జొన్నలగడ్డ సైదులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వంగాల దుర్గ, ఉపాధ్యాయులు నాగరాణి,హ రి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

. త్రిపురారం.ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం నుండి స్థానిక టౌన్ ఫీడర్ లైన్ కు విద్యుత్ సరఫరా చేస్తున్న 11 కెవి కి తగులుతున్న చెట్ల కొమ్మలు తొలగించుట, 11 కేవీ లైన్ ఏ బి స్విచ్ వర్క్ తదితర పనుల నిమిత్తం ఈనెల 24న ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ ( ఆపరేషన్) ఏ.బాలు తెలిపారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటనవిడుదల చేస్తూ నిర్దేశిత పనులలో భాగంగా త్రిపురారం టౌన్ పరిధిలోని అన్ని ప్రాంతాలతో పాటు 11 కెవి ముకుందాపురం ఇండస్ట్రియల్ ఫీడర్ కు సరఫరా చేస్తున్న విద్యుత్ ని నిరంతరంగా కొనసాగించేందుకు ఆ పరిధిలోని మిర్యాలగూడ వాటర్ వర్క్స్, కంప సాగర్ ఏ ఆర్ఎస్, కృషి విజ్ఞాన కేంద్రం, ఆదర్శ, కేజీబీవీ పాఠశాలల పరిధిలోని గృహ, వాణిజ్య, పరిశ్రమ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నందున వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి అధికారులకు సహకరించాలన్నారు.

## ఉగ్రదాడి పిరికి పంద చర్య

**బీజేపీ మండల అధ్యక్షులు జాన్ రెడ్డి**

మాడుగులపల్లి, ఏప్రిల్ 23ప్రభాత వార్త



సౌత్ కాశ్మీర్ లోని అనంత నాగ్ జిల్లా పహాల్ గాంవ్ లో, పర్యాటకులపై ఉగ్ర మూకలు జరిపిన కాల్పులకు నిరసనగా, మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయక టూరిస్టులపై కాల్పులకు పాల్పడిన దాదాపు 27 మంది మరణానికి కారణమైన ఉగ్ర వాదులు పిరికి పందలని, ఇలాంటి చర్యలు సమాజం సహించద ని, కేవలం హిందువులను టార్గెట్ చేస్తూ చర్యలకు పాల్పడుతున్న, మత పిచ్చి ముసుగులో పిచ్చి చర్యలకు పాల్పడుతున్న ఉగ్ర మూకలకు భారత ప్రభుత్వం తగిన బుద్ధి చెబుతుందని, ఇలాంటి పిరికి పంద చర్యలను ఉపేక్షి ంచేది లేదని, మృతుల కు సంఘీభావంగ కొవ్వత్తుల ప్రదర్శించారు. కార్యక్రమం బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మకంటి నర్సింహా, బీజేపీనాయకులు రాం రెడ్డి, దశరథ, లక్ష్మణ్, యాదగిరి, నాగరాజు, ప్రభాకర్ గౌడ్ తదితరులున్నారు.

## ఈనెల 25న భూ భారతి అవగాహన సదస్సు

**-హాజరుకానున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్**

**-మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు**

మిర్యాలగూడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీగార్డెన్స్ లో మిర్యాలగూడ మండలం,పట్టణస్థాయి భూభారతి అవగాహనసదస్సు ఈనెల 25న నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు తెలిపారు. బుధవారం స్థానికంగాఆయన మాట్లాడుతూ ఈ సదస్సు కు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్,నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు. భూభారతి గురించిఅధికారులు పూర్తిస్థాయిలో వివరిస్తారని, మిర్యాలగూడ పట్టణం, మండలానికి చెందిన రైతులు, రైతు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలన్నారు. అదే విధంగా సదస్సు కు ముందు ప్రజాపాలనలో ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నమిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామస్తులకు ఇంటి స్థలాల పంపిణీ ఉంటుందన్నారు. లక్ష్మీపురంలో దారిద్ర్యరేఖకు దిగవనున్న60 మందికి ఇళ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లు పంపిణీ చేస్తారన్నారు.




## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన బిసి గురుకులాల విద్యార్థినిలు

**-గురుకుల విద్యార్థిని అఖిలకు రాష్ట్రస్థాయి ర్యాంక్**

మిర్యాలగూడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాల్లో మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో గల తుమ్మడం బిసి గురుకుల పాఠశాలకు చెందినజటావత్ అఖిల సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 992/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంక్ పొందినట్లుకళాశాల ప్రిన్సిపల్ కె.ఉమాదేవి తెలిపారు. బుధవారం అమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ శ్రీనివాస్‌నగర్‌లో బిసి సొసైటీఅధ్వర్యంలో నిర్వహిస్తున్న దామరచర్ల, తుమ్మడం కళాశాలలకు చెందిన 82శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.అదే విధంగా దామరచర్ల గురుకుల పాఠశాలకు చెందిన ఎన్.నవ్యశ్రీ జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 467/470 మార్కులు సాధించినట్లుతెలిపారు.వీరితో పాటు సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో కె.గౌతమి(981),ఎం.పూజిత(971),ఎంపిసి విభాగంలో కె.రేవతి(986), బి.హన్సిక(986), సీఈసి విభాగంలో కె.మల్లిక(910) మార్కులు సాధించినట్లు అమె తెలిపారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులనుశ్రీనివానగర్ తాజా మాజీ సర్పంచ్ బోగవెల్లి వెంటరమణచౌదరి(బాబి), విద్యార్థినిల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**-మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత**

మిర్యాలగూడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత అన్నారు.మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇస్లాంపురం సెక్టార్ సుందర్‌నగర్‌లో మహిళలకు జిల్లా మహిళా సాధికారత కేంద్రంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగాసిడిపిఓ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీ, బాలింతలకు పోషక విలువలతో కూడినబలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలన్నారు. కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతమైనఅవగాహన కల్పిస్తూ బాల్య వివాహాల నియంత్రణ, ఫోక్స్‌చట్టంపై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, బ్లాక్ కో-అర్డినేటర్ కవిత, అంగన్‌వాడీ టీచర్లుపద్మ, శ్రీదేవి, సరిత, ఝాన్సీ, అంగన్‌వాడీ హెల్పర్స్, గర్భిణిలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ కన్నా పూర్ గ్రామం లో డీసీఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని బుధవారం రోజున ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి కోరిన కన్నాపూర్ కురుమ పల్లి గ్రామ రైతులు నాయకులు స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు

# భూభారతి చట్టంతో రైతులకు బహుళ ప్రయోజనాలు

*జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్*

*మఠంపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త.*

రైతులకు బహుళ ప్రయోజనాలు చేకూర్చేలా భూభారతి చట్టం రూపొందించారని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో ని విఆర్ఎల్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సును నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ విచ్చేసిమాట్లాడుతూ నూతన భూభారతి చట్టం ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు ఈ చట్టంలో ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందని అన్నారు భూముల సమస్యలు సులభంగా పరిష్కారం కోసం మార్పులు చేర్పులు



చేయడం జరుగుతుందన్నారు గత ధరణి పోర్టల్ లో రెవెన్యూ అధికారులకు ఏమాత్రం అధికారం అవకాశం లేకుండా ఉండేదని తెలిపారు నూతన చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారి మండల సర్వేయర్లను నియమించుకోవడం కోసం సన్నాహాలు చేస్తుందన్నారు తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతరంగా ఉంటుందని సూచించారు అనంతరం అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ గత ధరణి సమయాలలో రైతులు చిన్న చిన్న భూవిషయాలకు చాలా ఇబ్బందులు పడే వారిని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 ద్వారా రైతులకు సులభతరమైన న్యాయ సేవలు అందిస్తామన్నారు రెవెన్యూ సదస్సు హాజరైన పలు రైతుల అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానం ఇచ్చారు రానున్న గ్రామసభలలో తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా తెలిపారు ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు తాసిల్దార్ మంగ ఎంపీడీవో జగదీష్ డిటి బాలరాజు పిఎసిఎస్ చైర్మన్ జి రామచంద్రయ్య వైస్ చైర్మన్ బాబు నాయక్ డిప్యూటీ తాసిల్దార్లు రెవెన్యూ సిబ్బంది రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన



*మఠంపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త.*

జమ్ము కశ్మీర్ లో ని పహల్గాం ఉగ్రవాదులు జరిపిన దాడిలో 27 మంది టూరిస్టుల మృతికి నిరసనగా బుధవారం సాయంత్రం మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పలు ప్రజా సంఘాల ఆధ్వర్యం లో నల్లబ్యాడ్జీలు ధరించి క్రొవ్వత్తుల ప్రదర్శన చేశారు. అనంత రం పట్టణంలోని ప్రధాన వీదుల లో యువకులు రాజకీయ పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కదలివచ్చినిరసన ప్రదర్శనలు నిర్వహిం చారు. ఉగ్రదాడి జరిపిన నిందుతులను, దానికి కారణమైన వారిని కఠినంగా శిక్షి ంచాలని నినాదాలు చేశారు, కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శివ గుర్రం మట్టారెడ్డి శ్రీమన్నారాయణ ఇంటి అచ్చమ్మ రామారావు కాంతారావు ఎల్లయ్య శంకర్ రాధా తదితరులు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ

### - ఎన్నికల బరిలో 22 మంది అభ్యర్థులు

*- 25న జరగనున్న ఎన్నిక*

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ కమిటి ఎన్నిక ఈనెల 25న జరగ నుండగా వివిధ పదవులకు 30 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా అందులో 8 మంది బుధవారం నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో ఎన్నికల బరిలో 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు బార్ అసోసి యేషన్ ఎని న్నకల అధికారులు ఎం.ఎస్.రాఘవరావు, వట్టికూటి అంజయ్య లు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్యలు, ఉపాధ్యక్ష పదవికి జక్కుల నాగేశ్వరరావు, కుక కడపు సైదులు, ప్రధాన కార్యదర్శి పదవికి చెనగాని యాదగిరిగౌడ్, భూక్య నాగేశ్వరరావులు, సంయుక్త కార్యదర్శి పదవికి కొట్టు సురేష్, మద్దుల నాగేశ్వరరావు, గ్రంథాలయ కార్యదర్శి పదవికి చిత్రం నగేష్, కొణతం శ్రీనివాసరెడ్డిలు, కోశాధికారి పదవికి ఉప్పాల గోపాలకృష్ణమూర్తి, విజయ దుర్గలు పోటీలో ఉన్నారని, అలాగే సాంస్కృతిక క్రీడల కార్యదర్శి పదవికి గొల్లగోపు నవీన్, గుగులోతు వెంకటేష్‌లతోపాటు 5 కార్యవర్గ సభ్యుల పదవికి బాణోతు శంకర్,ధూళిపాల శ్రీనివాసరావు,గొట్టె ప్రశాంత్,షేక్ సైదాహుస్సేన్, మౌలాబి, కమతం నాగార్జున,రామినేని వెంకటేష్, చిట్టిపోలు రమేష్‌లు పోటీలో ఉన్నారని ఈనెల 25న బార్ అసోసియేషన్ ఎన్నిక నిర్వహించి అదేరోజు సాయంత్రం ఎన్నికైన వారి వివరాలు తెలియజేస్తామని ఎని న్నకల అధికారులు తెలిపారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన చెడపంగు ఎల్లమ్మ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని సిఎం సహాయనిధికి దివంగత స్థానికకౌన్సిలర్ కస్తాల శ్రావణ్‌కుమార్ ద్వారా దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60 వేల చెక్కును పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, మాజీజడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు లబ్దిదారునికి బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. అలాగే మరొక లబ్దిదారుడైన బాణోతు చంద్రు మంజూరైన రూ.60 వేల చెక్కును అదేవిధంగా లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లి కార్జున్‌రావు మాట్లాడుతూ సిఎం సహా యనిధి పేదల పాలిట వరమని అన్నారు. ఎంతో మంది పేదలకు ఈ పథకం ద్వారా కాంగ్రెస్ ప్రజా ప్రభుత వ్ం ఆర్థికంగా చేయూతనిస్తూ కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తేజావత్ రాజునాయక్, కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి వీరబాబు,కస్తాల సైదులు,మేళ్లచెరువు ముక్కంటి ,రెడపంగు రాము,కస్తాల రవీందర్,కస్తాల దిల్,కందుకూరి రాము,మేళ్లచెరువు సురేష్,అనీఫ్,కంచుపాటి శ్రీను,ఎండి.బాబా,బాణోతు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొ న్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి



*మేళ్లచెరువు ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమాల్లో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, విద్యార్థులకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలన్నీ ఉపయోగించు కోవాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన, డిజిటల్ తరగతులు, కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంగ్లీష్ మీడియం, పోషకాహారములు, రాగిజావ, నాణ్యమై న ఉచిత భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, రెండు జతల దుస్తులు ఉచితంగా అందిస్తున్నామని, విశాలమైన తరగతి గదులు, క్రీడామైదానం, క్రీడా పరికరాలు, మినరల్ వాటర్‌తోపాటు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని, గ్రామంలోగల ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క రూపాయి ఫీజు లేకుండా, ఒక్క రూపాయిఖర్చు లేకుండా 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యను అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు,స్కూల్ కమిటిసభ్యులు పాల్గొన్నారు.

## వెల్లటూరులో అగ్ని ప్రమాదంను అరికట్టిన మై హోం ఫైరింజన్




*మేళ్లచెరువు ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువు సమీపానగల వెల్లటూరు కాలనీలో బుధవారం గ్రామంలోని నివాస గృహాలకు ఆనుకొని ఉన్న వరి పొలాల అడుగుభాగం కొయ్యలకు నిప్పు అంటించగా వరి పొలంలో కొయ్యలు కాలుతూ మంటలు పెరిగి గ్రామంలోకి వ్యాపించాయి. గ్రామ ప్రజలు వెంటనే మై హోంకు ఫోన్‌చేయగా మై హోం ఇ ండస్ట్రీయస్ మహా సిమెంట్ ఫైరింజన్లు వచ్చి అగ్ని ప్రమాదాన్ని అరికట్టి గ్రామానికి నష్టం జరగకుండా, యుద్ధప్రాతిపదికన ఫైరింజన్ రావడం తో మంటలు చల్లార్చడ ంతో గ్రామ ప్రజలంతా మై హోంకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి విద్యార్థులకు పలకల పంపిణీ



*మఠంపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త.*

మండలంలోని పెదవీడు గ్రామంలోని అంగన్వాడి 2 వ సెంటర్లో గ్రామానికి చెందిన ముత్యాల గోపి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థుల సమక్షంలో పుట్టినరోజు జరుపుకొని కేక్ కట్ చేసి అంగన్వాడీ విద్యార్థులకు ప్లేట్లు పలకలు అందజేశారు అంగన్వాడీ టీచర్ కే సంధ్యారాణి విద్యార్థులకు ప్లేట్లు పలకలు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్ర మంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు



## వైభవంగా శ్రీగణపతిస్వామివారికి అభిషేకములు

*మేళ్లచెరువు ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న విఘ్నేశ్వర స్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాలయ ంలో బుధవారం సందర్భంగా శ్రీగణపతి స్వామివారి విశేష అభిషేక ములు, అర్చనలు, మంగళహా రతులు, గణపతి హోమ ములు వైభవంగా జరిగాయి. శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకలా్యణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పంచామృత అభిషేకములు, ప్రత్యేక పూజలు, మంగళహారతులు, దైవ నామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవా కిళ్ల భానుకిరణ్‌శర్మ,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ

# పాల రైతులకు ఇవ్వవలసిన బకాయిలు చెల్లించాలి

ఆలేరు ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఐదు నెలలుగా పాల రైతులకు ఇవ్వవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు ఇవ్వాలని తెలంగాణ పాల ఉత్పత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నరసింహులు అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో పాల శీతలీకరణ కేంద్ర ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశు పోషణ పథకాన్ని అమలు చేస్తూ ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలన్నారు. లీడర్ కు 5 రూపాయల ప్రోత్సాహం వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. పశువుల దానాను



సబ్సిడీపై అందించాలన్నారు. పాడిని ఉత్పత్తి చేసే రైతులకు వ్యక్తిగత భీమా సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్రంలో మదర్ డైరీ,విజయ డైరీ, కరీంనగర్ డైరీ, ముల్కనూరు డైరీలతో పాటుగా పలు ప్రవేటు సంస్థలు తక్కువ రేట్లకు పాలు సేకరించి పాల రైతులకు నష్టం కలిగిస్తుంది అన్నారు. ఒకవైపు ప్రభుత్వం విదేశీ పాలను పాల పొడిని దిగుమతి చేసుకుంటూ ఇక్కడి పాల రైతులకు నష్టం కలిగిస్తుంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పాలనేతలకు ఎలాంటి రక్షణ కల్పించడం లేదన్నారు. సబ్సిడీ కూడా కోట్లాది రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఏప్రిల్ 24న ఆలేరులో జరుగు పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతాంగం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, రైతు సంఘం మండల అధ్యక్షులు సుదగాని సత్త రాజయ్య, కోమటిరెడ్డి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు




## హిందువులందరూ సమైక్యతను చాటాల్సిన అవసరం ఉంది

రాజాపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

దేశంలోని హిందువులందరూ ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర సర్వంఫ్ల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన రాజపేటలో విలేకరులతో మాట్లాడారు. జమ్ము కాశ్మీర్లో ఉగ్రదాడి హేయమైన చర్య అన్నారు.జమ్ము కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చాలా బాధాకరమని, కాల్పుల్లో గాయాలైన వారు త్వరగా కోలుకోవాలని, మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిద్దామన్నారు. టూరిస్టులపై కాల్పులు దుర్మార్గమైన చర్య అని, జమ్ముకశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమాయకులను చంపడం దుర్మార్గమని,దేశ భద్రతకు విఘాతం కల్పించేందుకే ఇలాంటి దుశ్చర్య అని,జమ్ము కాశ్మీర్లో టెర్రరిస్టుల మరణకాండ పురావృతం కాకుండా కేంద్రం ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్టీలకతీతంగా ఈ కార్యక్రమం పై అందించాల్సిన అవసరం ఉందని గుంటి మధుసూదన్ రెడ్డి చెప్పారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన వరల్డ్ బ్యాంక్ టీం



ఆలేరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఆలేరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు డాక్టర్ రమణ, డాక్టర్ కృష్ణ బుధవారం సందర్శించారు. ఈ సందర్శనలో వారు ఆసుపత్రిలో అందించబడుతున్న వైద్య సేవలపై సమగ్రంగా అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా జిల్లాకు చెందిన నేషనల్ హెల్త్ మిషన్ (ఎబీలీ) టీం సభ్యులు డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ యశోద, డాక్టర్ శిల్పి, రాష్ట్ర కన్సల్టెంట్ జేపీ శ్రీనివాస్, జిల్లా కార్యక్రమ అధికారి (డిపిఒ) నెహ్రూ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య బృందంలో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ జే. స్వప్న రాథోడ్, గైనకాలజిస్ట్ డాక్టర్ పి. రజిని, నాచురోపతి వైద్యుడు డాక్టర్ రామ కోటేశ్వరరావు, హెడ్ నర్స్ మంజుల, స్టాఫ్ నర్సులు నమీనా, స్వప్న రాణి కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ గణేష పాల్గొన్నారు

## ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

ఆలేరుఏప్రిల్ 23 ప్రభాతవార్త



కాశ్మీర్ యాత్రికుల పై ఉగ్రవాదుల దాడి అమానుషమని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పహల్గామ్ లో అమాయకులైన హిందూ యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి సుమారు 20 మందిని హతమార్చడం, తీవ్రంగా ఖండిస్తున్నట్లు దీనిపై తీవ్రమైన దిగ్భ్రాంతిని తెలియజేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, జిల్లా కార్యదర్శి తునికి దశరథ, ఎలాగందుల సురేష్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి సంపత్, వడ్డెమాన్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు

## సరస్వతీ విగ్రహ శంకుస్థాపన

రాజాపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘునాథపురం ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం శ్రీ సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సాంప్రదాయంగా నిర్వహించారు. 1999 2000 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. మనోజ్ కుమార్ తెలుపుచూ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం వి. శివరామ కృష్ణ, కే. శ్రీనివాస చారి, ఆర్. అపర్ణాదేవి, కే. సత్యనారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు, డి. జయప్రద, ఎం. సునీత, వై. సమ్మిరెడ్డి, పి. శ్రీహరి, ఎస్. సుబ్బరాజు, బి. స్వప్న, వి. యాదయ్య, ఆర్. సరిత, వై. బాలకృష్ణ, జె. మోనిక, ఎన్. కృష్ణమూర్తి, కే. మనోహర్, టీ. మనిషా, ఎం. భవాని తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలసిన కరాటే బాలు

రాజాపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కరాటే బాలు, ఇంజ మల్లేష్ లు బుధవారం రాజ్ భవన్ లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల



రాజాపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు, రాజపేట మండలం ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం నాగరాణి దంపతుల కుమారుడు సాయికిరణ్, యాదగిరిగుట్టకు చెందిన కోకల నరసింహ అరుణ దంపతుల కూతురు కళ్యాణి ల వివాహం బుధవారం జరగగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. నాయకులు బల్లయాదేశ్, కైలాసపురం ఆలయ వ్యవస్థాపక, అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, రఘునాథపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, బిజ్జాల విశ్వనాథం, వెంకట్ లింగం, బెజుగం లింగమూర్తి, కందుకూరు నాగరాజు, బిజ్జాల రమేష్, ఉప్పల రమేష్, నగేష్ తదితరులున్నారు.

## రాజపేటలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

రాజాపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రాజపేటలో జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద చర్యకు నిరసనగా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఉగ్రవాద దిష్టిబొమ్మ బుధవారం దహనం చేసారు. మండల అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ దేశంలో జరిగిన ఉగ్రదాడి ఒక మతోన్మాద ఉగ్రవాద పిరికిపంద చర్యగా భావిస్తూ కేవలం పురుషులనే టార్గెట్ గా చేసుకొని హిందువా, ముస్లిమా అని చూసి చంపడం జరిగిందన్నారు. ఇది పక్కా మతోన్మాదచర్య అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గు శేఖర్ రెడ్డి, మార్క శివ, మెండు భగవాన్ రెడ్డి, కోయ ఉపేందర్, సాయి కృష్ణ, సంగెం మధు, వేణు,ఐరేణి శ్రీధర్, చిగుళ్ల బీరయ్య, భీమగాని శివ,గుర్రం పాండు, సిల్వేరు ఆంజనేయులు, గణేష్ నాయక్, పోచంగళ్ల బాబురావు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఉగ్రవాదుల దిష్టి భవాని దగ్ధం చేస్తూ నినాదాలు చేశారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

తుర్కపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లితో పాటు వీరారెడ్డిపల్లి, వాసాలమర్రి, నాగాయపల్లి, చిన్న లక్ష్మాపూర్, ముల్కలపల్లి గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, పడాల చంద్రం, సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య ,గోనే జహంగీర్, గోనె శోభ, శివరాత్రి జహంగీర్, ఒర్సు బిక్షపతి, సింగం శ్రీనివాస్ ,కొన్నె దుర్వాసులు, గోనె గణేష్, తూటి లచ్చయ్య, సీఈఓలు నారా రమేష్ ,బోరెడ్డి జనార్ధన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు

## పాఠశాలలో వేదిక నిర్మాణానికి శంకుస్థాపన

తుర్కపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన్నె జహంగీర్ ఫౌండేషన్ చైర్మన్ మన్నే మహేష్ ఆధ్వర్యంలో వేదిక నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు సత్యం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, యూత్ అధ్యక్షుడు పల్లపు రమేష్,, గుర్రాల కనకరాజు, ఉపసర్పంచ్ గోపి మనోహర్ రెడ్డి, ఏఈఓ తిరుమలరావు, బైరపాక పరుశురాం, ఎస్ఎంసి చైర్మన్ మంద నాగమణి, పిఎసిఎస్ డైరెక్టర్ చెక్కల మల్లేశం, జక్కుల వెంకటేష్, లక్ష్మీ నరసింహారెడ్డి గోపి రామ్ రెడ్డి, కానుగంటి భాస్కర్ యాదవ్, కొంతం రమేష్, క్రాంతి కుమార్, తాటికొండ నరసింహులు, బరిగే మహేందర్, బరిగే కనకయ్య, పాల్గొన్నారు



## విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ

రాజాపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రాజాపేట మండలం సిద్ద బాయ్ జాల సెయింట్ జెకారియస్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం వేడుకలుసెయింట్ జెకారియస్ హై స్కూల్ కౌంట్ సంస్థ అధినేత బిషప్ జాన్ గొల్లపల్లి, డైరెక్టర్ ..డెక్సర్ తిమోతి జాన్ గొల్లపల్లి ..ఆధ్వర్యంలో జరిగాయి. జాల గ్రామంలోని సెయింట్ జెకారియస్ పాఠశాలలో ప్రిన్సిపాల్ అన్నపురెడ్డి వెంకట్ రెడ్డి గారి అధ్యక్షతన వార్షికోత్సవ వేడుకలు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మండల విద్యాధికారి చంద రమేష్, కౌంట్ స్టాఫ్ ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్ లు పాల్గొన్నారు ఈ సమావేశంలో మండల విద్యాధికారి చందా రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యా ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. యూకేజీ, 5 వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

బిజెపి,ఆర్ఎస్ఎస్ మోడీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ, రైతాంగ వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఐఎన్టీయూసీ జిల్లా కార్యాలయంలో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఐ ఎన్ టి యు సి,ఏఐటియుసి, సిఐటియు,ఐఎఫ్ టి యు,టి యు సి ఐ సమావేశం నిర్వహించారు.ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు హుస్సేన్ లు పాల్గొని మాట్లాడుతూ గత 10 ఏళ్లలో మోడీ సర్కార్ కార్పొరేట్, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటూ వారికి ప్రయోజనాల చేకూర్చే విధానాలను రూపకల్పన చేస్తున్నారని విమర్శించారు. కార్మిక హక్కులు కాలరాస్తూ, కనీస వేతనాలను అమలు చేయకుండా, జీవన ప్రమాణాలు మెరుగుపరచకుండా, ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ, పని గంటలను పెంచుతూ, కనీస ఉద్యోగ భద్రతను కల్పించకుండా, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషిస్తూ కార్మిక వర్గాన్ని సమస్యలలో నెట్టివేస్తున్నారని, ఈ దేశంలో కార్పొరేట్ ల హవా నడుస్తుందని అన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 49 లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి కార్మికులను బడా పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టే కుట్రలకు ఒడిగట్టిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ఆదాని, అంబానీలకు దారదత్తం చేస్తూ ఈ దేశ ప్రజల సహజ సంపదలను, వనరులను కొల్లగొడుతున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలని, కనీస వేతనము నెలకు 26000 ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, రోజువారి కూలీ 600 రూపాయలకు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మే 6న సూర్యాపేట జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు దీనిలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు కాసర్ల శ్రీను, ఐఎన్ టి యు సి పట్టణ అధ్యక్షులు వల్దాస్ శ్రీను (రెబల్), ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు ఐఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, ఏఐటీయూసీ నాయకులు ఖమ్మంపాటి రాము, ఐ ఎన్ టి యు సి ట్రాన్స్ పోర్ట్ యూనియన్ నాయకులు పాపన్న తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటూ వ్యాధి రాకుండా పశువులకు టీకాలు వేయించాలి

తుంగతుర్తి. ఏప్రిల్ 23. ప్రభాతవార్త



రైతులు విధిగా తమ పశువులకు గాలికుంటు వ్యాధినివారణకు టీకాలు వేయించాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు .బుధవారం మండల పరిధిలోని సంఘం గ్రామంలో పశువైద్యాధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైనదని పశువులకు ఒకదాని నుండి ఒకదానికి సంక్రమిస్తుందని అన్నారు .గాలికొంటూ వ్యాధి సోకకముందే టీకాలు వేయించి నివారణ చేపట్టాలని గాలికుంటు వ్యాధి సోకిన పశువులను ఇతర పశువుల నుండి దూరంగా ఉంచాలని లేనట్లయితే అన్ని పశువులకు వ్యాధి సోకి తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు .ప్రభుత్వం పశు వైద్య శాఖ ద్వారా ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని గాలికుంటు వ్యాధి టీకాలు వేయించి తమ పశువులను వ్యాధి బారిన పడకుండా రక్షి ంచుకోవాలని సూచించారు ఈ సందర్భంగా సంఘం గ్రామంలో 143 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్. వి ఏ రవి. నరేష్. గోపాలమిత్ర శ్రీనివాస్ రెడ్డి. పశుమిత్ర గణితలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# సిపిఎం చలో కలెక్టరేట్ మహాధర్నాను జయప్రదం చేయాలి

## సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 23 ప్రభాత వార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కై డిమాండ్ చేస్తూ ఈ నెల 28వ తేదీన సిపిఎం చలో కలెక్టరేట్ మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కరపత్రలను ఆవిష్కరించి ప్రచారని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజా సమస్యల సాధనకై చలో కలెక్టరేట్ మహాధర్నాను నిర్వహిస్తున్నామని ఈ నెల 28వ తేదీన భునగిరి జిల్లా పార్టీ కార్యాలయం నుండి ఉదయం 11 గంటలకు పాదయాత్ర ప్రారంభించి కలెక్టరేట్ వరకు మహాధర్నా చేరుకుంటుందని తెలిపారు. పాలకులు మారిన పాలన తీరు మారడం లేదని ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయని, ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన సమస్యలు పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో ఏళ్ల తరబడి నాన్చుతున్న వైనం ఉందన్నారు. అలాగే జిల్లాలో సాగునీటి సమస్య కీలకంగా మారి ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, బస్వాపురం రిజర్వాయర్ పనులు రెండు దశాబ్దాలు కావస్తున్న పూర్తి చేసి సాగునీరు అందించలేక పోయారన్నారు. మూసి జల కాలుష్యంతో ప్రజల బ్రతుకులు ఆగమవుతున్న ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేకపోతున్నారని విమర్శించారు. ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించే ఉద్దేశంతో గత 20 సంవత్సరాల క్రితం ప్రారంభమైన బునాది గాని కాల్వ పనులు నేటికీ పూర్తి చేయలేకపోయారని నిధుల ప్రకటన తప్ప ఆచరణలో పనులు పూర్తి చేసి నీరును అందించలేక పోయారని కనీసం ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 24 గంటల వైద్య సేవా కేంద్రాలుగా మార్చాలని డిమాండ్ చేస్తూ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించి అధికారుల ద్వారా లబ్ధిదారులు ఎంపిక జరగాలన్నారు. ఈ నెల 28న జరిగే ఈ మహా ధర్నాకు జిల్లావ్యాప్తంగా సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వంటిపిండి గోపాల్ రెడ్డి, రచ్చ గోవర్ధన్, గుండెబోయిన స్వామి, నాయిని రామిరెడ్డి, మల్లెల శ్రీశైలం, నాయిని కృష్ణారెడ్డి, బిక్షం, లోడి చంద్రయ్య, యాట వెంకన్న, కన్నెబోయిన స్వామి, ఏపూరి బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



# అగ్ని వీరుకు ఎంపికైన శ్రీ విద్యా భారతి పాఠశాల పూర్వ విద్యార్థి

...తుంగతుర్తి ఏప్రిల్ 23 ప్రభాతవార్త,



వీరుకు శ్రీ విద్యా భారతి పాఠశాల పూర్వ విద్యార్థి మట్టపల్లి ముఖేష్ ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం పాఠశాలలో పూర్వ విద్యార్థిని ఘనంగా సన్మానించారు. దేశానికి సేవ చేయడం ఎంతో అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చేపూరి కృష్ణయ్య. ప్రిన్సిపాల్ పి మల్లయ్య. పాఠశాల డైరెక్టర్లు కోట వెంకట గోపాల్. ఎండి నజీర్. ఉపాధ్యాయులు లింగమూర్తి. సురేష్. అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత యోగా శిక్షణ తరగతులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఈనెల 24 నుండి మే 4 వరకు సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో జరుగు ఉచిత యోగా శిక్షణ తరగతులను విద్యారుసులు సద్వినియోగం చేసుకోవాలనీ యోగ గురువు చాడ పాపిరెడ్డి తెలిపారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వేసవి సెలవులను పురస్కరించుకొని ఈ నెల 24 నుండి మే 4 వరకు ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఈ ఉచిత యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ చేయడం ద్వారా విద్యార్థులకు జ్ఞాపక శక్తిని మెరుగుపరచడంలో ఉపయోగపడుతుందనీ, ప్రత్యక్ష ప్రయోజనం, మెరుగైన విద్యాపని తీరు, శ్రద్ధ పరిధిని దృష్టిని మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడుతుందనీ తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోగలుగుతార ని తెలిపారు. వేసవి సెలవులల్లో ఇట్టి అవకాశాన్ని ఉపయోగించు కోవలసినదిగా కోరడం జరిగింది. ఈ కార్య క్రమంలో సాధకులు శ్రీదేవి, సుజాత, ఉమా, దివ్య, ధనలక్షి ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను అభివృద్ధి చేయడం హర్షనీయం

మోతె ఏప్రిల్ 23 ప్రభాత వార్త...

తాను చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయడం హర్షనీయమనీ ఎంఈఓ గోపాల్ రావు అన్నారు. మండల పరిధిలోని నామవరం గ్రామంలోని ఉన్నత పాఠశాలలోఎన్నారై కంచర్ల ఉపేందర్ నాయుడు తండ్రి కంచర్ల రామకృష్ణయ్య జ్ఞాపకార్థం పాఠశాలలో తన సొంత ఖర్చులతో రెండు తరగతి గదులను నిర్మించగా బుధవారం వాటిని ప్రారంభించారు. తాను చదువుకున్న పాఠశాలలో తరగతి గదులు తక్కువ ఉన్నాయని తన దృష్టికి పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తీసుకురాగా, 18 లక్షల రూపాయలతో రెండు తరగతి గదులను సొంత ఖర్చులతో నిర్మించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఆయనను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు కొత్తపల్లి రాంరెడ్డి, సుధీర్, మురళి, సురేష్, మల్లయ్య, కోటేష్, మహిళా ఉపాధ్యాయులు వాచ్మెన్ చిట్యాల వెంకన్న విద్యార్థులు పాల్గొన్నారు.



# వీర్నపల్లి మండలంలో భాజపా నాయకుల కొవ్వొత్తుల ర్యాలీ

వీర్నపల్లి ప్రభాత వార్త :



జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో ఉగ్రవాదుల చేతిలో చంపబడిన 26 మంది అమాయక పర్యాటకులపై దాడిని భారతీయ జనతా పార్టీ వీర్నపల్లి మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ తీవ్రంగా ఖండించారు పర్యాటకులను చంపడం ఉగ్రవాదుల పిరికిపంద చర్యగా అభివర్ణిస్తూ మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని వీర్నపల్లి మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి సంతాపాన్ని తెలియజేశారు దాడిలో గాయపడిన 20 మంది త్వరగా కోలుకోవాలని అన్నారు ఉగ్రదాడికి కారణమైన ఉగ్రవాదులను గుర్తించి,వారిని పెంచి ప్రోత్సహిస్తున్న ఉగ్ర వాద సంస్థలను సమూలంగా దేశంలో లేకుండా తుడిచివేయాలని, ఇలాంటి సంఘటనలు ఇకపై పునరావృతం కాకుండా చూసే బాధ్యత కేంద్ర ప్రభుత్వాని దేనని అన్నారు ఉగ్రదాడుల్లో మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు ఉపాధ్యక్షులు మాడుగుల లింబాద్రి బండారి మహేష్ బానోత్ శ్రీనివాస్ నాయక్ భూత్ అధ్యక్షులు పోతరం నరేష్,మాలోత్ ప్రకాష్ నాయక్, భూక్య రమేష్ నాయక్, బానోత్ పెద్దరాజు,మాచర్ల రవి,మూడవత్ రఘుపతి,అన్నారం లక్ష్మణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాలలో ఈఎంఆర్ఎస్ మరిమడ్ల విద్యార్థుల ప్రభంజనం

వీర్నపల్లి ప్రభాత వార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం లోని ఈ ఎం ఆర్ ఎస్ మరిమడ్ల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జే ఈ ఈ అడ్వాన్స్ లో 14 మంది అర్హత సాధించడంతోపాటు ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ 100!! ఉత్తీర్ణతలోఅజ్మీర రాజేష్ 935/1000,గుగులోత్ జస్వంత్ 928/1000, ఎల్ రాకేష్ 922/1000,బైపిసి సెకండియర్ లో 100!! ఉత్తీర్ణతలోఎన్ రవీందర్ 901/1000,బి సిద్ధార్థ 880/1000,బి రాకేష్ 873/1000,సీఈసీసెకండియర్ లోబి నితిన్ 863/1000,జె శివరామకృష్ణ 836/1000,ఎం శివాజీ 762 /1000 మార్కులు సాధించి ఈ ఎం ఆర్ ఎస్ లో ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ యాదవ్ తెలిపారు.

# బీరప్ప గుడి నిర్మాణానికి మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య విరాళం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అక్క మహంకాళి బీరప్ప కామరాతి గుడి నిర్మాణానికి బిఆర్ఎస్ నాయకులు నాయకులు,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య 10116/ రూపాయలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా విరాళం అందజేసిన అంతయ్యకు కురుమ,గొల్ల సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపార



# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 23

మునుగోడు శాసన సభ్యులు తమ అభిమాన నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గ విస్తీరణంలో భాగంగా మంత్రి పదవి రావాలని కోరుకుంటూ కలియుగ దైవమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తలనీలాలు సమర్పించి మొక్కుకున్నారు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండపాక గూడ గ్రామ శాఖ అధ్యక్షులు జీడిమట్ల చలపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ మరియు వారి కుటుంబ సభ్యులు.తమ మొక్కు తీర్చాలని కోరుకుంటూ మొక్కు తీరగానే మళ్ళీ స్వామిని దర్శించుకుంటామని వారు అన్నారు.

# సైన్స్ హాక్ విజేత పొన్నాల లోహిత

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సైన్స్ హాక్ 0.5 విజేతగా గంభీరావుపేట మండలం దమ్మనపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని పొన్నాల లోహిత గెలుపొందింది.ఐఐటీ తిరుపతి నేషనల్ సర్వీస్ స్కీం వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20 నుండి మార్చి 30 వరకు దేశ వ్యాప్తంగా పలు ప్రైవేట్, గవర్నమెంట్ పాఠశాలల విద్యార్థులకు ఆన్లైన్ లో సైన్స్ హాక్ 5.0 పేరిట వైజ్ఞానిక ప్రదర్శన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థుల వివరాలను వెబ్సైట్ ద్వారా మంగళవారం ప్రకటించారు. ఇట్టి పోటీలలో దమ్మనపేట ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న పొన్నాల లోహిత గెలుపొందింది. గైడ్ టీచర్ తాడూరి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో తయారుచేసిన గాలిని శుద్ధిచేసే "క్లాస్ రూమ్ ఫ్రెండినో" అనే ప్రదర్శన కు విద్యార్థిని కన్సోలేషన్ బహుమతిని గెలుచుకుంది. ఐఐటీ తిరుపతి వారు నవంబర్ నెలలో నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమానికి లోహితను మరియు గైడ్ టీచర్ ను తిరుపతికి ఆహ్వానించి, జ్ఞాపిక మరియు ప్రశంస పత్రాన్ని అందజేయనున్నారు. సైన్స్ హాక్ విజేతగా నిలిచిన విద్యార్థిని బుధవారం ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వర రావు జ్ఞాపికను అందజేసి అభినందించారు. మునుముందు మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం బోయన గారి నారాయణ, మారేపల్లి రాజు, గుడి కాడి కొమరయ్య, శనిగరం నారాయణ, అజ్మీర కవిత, జడల విజయశ్రీ లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చింతల పల్లెలో ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

**ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు.**

**ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ నేతలు.**

తంగళ్ళపల్లి ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం చింతలపల్లె గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండుగగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు..పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావ్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ సర్పంచ్ వలకొండ వేణుగోపాలరావు లు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సిద్దన్న,సాయి రావు,ప్రశాంత్ యాదవ్,లచ్చయ్య,గ్రామస్తులు తదితరులున్నారు..






# విద్యా వాలంటీర్లకు గౌరవ వేతనం అందజేత

చౌటుప్పల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం నేలపట్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు స్థానిక తాజా మాజీ ఎంపిటిసి తడక పారిజాత మోహన్ సమకూర్చిన రూ.30 వేల నగదును బుధవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యా వాలంటీర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో సరిపడ ప్రభుత్వ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రైవేటుగా విద్యా వాలంటీర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారికి వేతనాలను తామే అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచు పాలమాకుల యాదయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు బుట్టి క్రిష్ణ, యనమాల సంజీవ, గుర్రం ప్రమోద్‌కుమార్, తడక కోటేశ్వర్, పబ్బతి పుల్లయ్య, తడక వెంకటేశం, గంగదేవి రామచంద్రం, మేడి సాయిలు తదితరులున్నారు.

# పహల్గామ్ పర్యాటకులపై దాడులు హేయమైనవి

చౌటుప్పల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



కాశ్మీర్‌లోని పహల్గామ్ పర్యాటక ప్రాంతంలో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైందని ఎల్‌ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఖండించారు. బుధవారం స్థానిక లక్కారంలోని ఎల్‌ఐసి కార్యాలయంలో ఉగ్రవాదుల దాడిలో ఎల్‌ఐసి ఆఫీసర్ సుశీల్ నత్యల్‌తో సహా అమరులైన 26 మంది పర్యాటకు మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ప్రతి ఒక్కరు ఈ దాడులను తీవ్రంగా ఖండించాలని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో ఇన్సూరెన్స్ కార్పోరేసన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎ.రమేష్, సెక్రటరీ జి.భాస్కర్‌రావు, ఎల్‌ఐసి ఉద్యోగులు తదితరులున్నారు. అదే విధంగా బిజెపి మున్సిపల్ కమిటీ, సిపిఎం మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వేర్వేరుగా ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ పట్టణంలో నిరసన తెలిపారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాశ్మీర్ సంఘటన దురదృష్టకరం

ఇల్లంతకుంట, ప్రభాతవా

కాశ్మీర్ లోని పహల్గాం వద్ద జరిగిన సంఘటన దురదృష్టకరమని బిజెపి మండల అధ్యక్షులు అనిల్ పేర్కొన్నారు. ఉగ్రవాదుల చేతులో మరణించిన మృతులకు బుధవారం రాత్రి సంతాపం తెలిపారు. మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలియజేశారు.హిందూ పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి పారి పోవడం పిరికి పంద చర్య అన్నారు. అమాయకులను పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులకు మరణం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ , క్రియాశీల సభ్యులు పినికాశి అనిల్, చదవాల రవి, జనగం మాధురి, పిల్లి గోపాల్,తుమ్మనపల్లి కమలాకర్ రావు, చక్రాల కార్తీక్,లంకోజు చంద్రం పాల్గొన్నారు.

